ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

ఏప్రిల్ 12, 2009

నాకు స్ఫూర్తినిచ్చిన పుస్తకం

SA 392 8..
కథా నిలయం శ్రీకాకుళం

'సకుటుంబ' భారతం!

హ్యాపీ బర్త్‌డే

(2009 ఏప్రిల్ 12 నుంచి
2009 ఏప్రిల్ 18 వరకు)

టి.గగన్ సాత్విక్
2సం॥, ఏప్రిల్-12
నళిని-సూర్య
గాజువాక- విశాఖపట్నం

పి.హరిచంద్
ఏప్రిల్-12
యశోద-శ్రీనివాసు
చెనంపల్లి-మ॥నగర్

[illegible]
4సం॥, ఏప్రిల్-12
అచ్యుతమ్మ-[illegible]
మాకవరపాలెం-విశాఖపట్నం

ఎస్.అరవింద్
1సం॥, ఏప్రిల్-14
అనిత -రాములు
నేదునూర్-రంగారెడ్డి

యం.హర్షవర్ధన్
1సం॥, ఏప్రిల్-13
వాణి -సురేష్
మర్రిపాలెం-విశాఖపట్నం

సర్వేష్ కుమార్
ఏప్రిల్
వాణి-సురేష్‌కుమార్
రాజోలి-మ॥నగర్

వి. గిరీష్‌కుమార్
5సం॥, ఏప్రిల్-2004
బుజ్జి-బాబు
ఆర్కొత్తురు-విశాఖపట్నం

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శు భాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు, పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు, తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి
ప్లాట్ నెం. 21/1, ఎం.హెచ్ భవన్
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగం పల్లి,
హైదరాబాద్-500 020

పి. యశస్విని
3సం॥, ఏప్రిల్-15
శాంతకుమారి-నాగేశ్వరరావు
తెల్దారుపల్లి-ఖమ్మం

వి. రిషిల్(చందు)
5సం॥, ఏప్రిల్-2004
భారతి-శ్రీనివాసరావు
మహారాణిపేట-విశాఖపట్నం

కథా నిలయం
శ్రీకాకుళం

మనలో మాట

మనీ మాయ!

ఓం...ఓటరు దేవాయనమః ఓం ధన దాతాయనమః ఓం సర్వం దాతాయనమః

ఓ ఓటరు స్వామీ! నా జీవము నీవే కదా...దేవా! బ్రోచే భారము నీదే కదా! సర్వం నీవే కదా!

దేవా! స్విస్ బ్యాంకుల్లో మూలుగుతున్న కోట్లు.. బాత్‌రూముల్లో పేర్చిన బంగారు బిస్కెట్లు అన్నీ నీ భిక్షయే. తరాలపాటు కూర్చుని తిన్నా తరగని భాగ్య ప్రదాతవు నీవే స్వామీ! మా ఇంటి కుక్కపిల్లా...పిల్లిపిల్లా కూడా కోటీశ్వరులే స్వామీ. నీవు గతసారి ఓటు వేసి గెలిపించిన పుణ్యమే ఇదంతా దయానిధీ. ఇన్నేళ్ల తర్వాత నిన్ను పూజించి అర్ఘ్యం..పుష్పం..ఫలం సమర్పించుకుందామని ఇలా వచ్చాను స్వామీ. ఏదో నాకున్నదాంట్లో ఈ ఏర్పాట్లు చేస్తున్నా తండ్రీ. ఏదైనా లోపించినచో ఆగ్రహించక అనుగ్రహించి ముందుకు నడుపుము స్వామీ. నీకు సాష్టాంగ నమస్కారం చేయలేదని కోపగించుకోకు స్వామీ. చూశావుగా! బొజ్జ కొండలా వుంది. వంగడానికి ఆటంకంగా తయారైంది. అన్నట్టు నీ విషయమే మరిచితిని దేవా! నీ డొక్కలు మరీ లోపలికి ఎందుకుపోయాయేం? తినడానికి తిండి కూడా లేనట్టుంది స్వామీ. అహో హతవిధీ! నా ఓటరు స్వామికి ఎంతటి దుర్గతి పట్టింది? అందుకే దేవా! మా చేతి గుర్తు పార్టీ తరపున నీకోసం సకల సన్నాహాలు చేశాను. బస్సుల్లో, రైళ్లలో, కారుల్లో, లారీల్లో, స్కూటర్లమీదా... నీకు డబ్బు మూటలు పంపుతున్నాను స్వామీ. ఓటరుకు అభ్యర్థికి అనుసంధానమైనవి నోట్ల కట్టలేకదా. అన్నట్టు దేవా! నీకు బహు ప్రీతిపాత్రమైన మందుబుడ్లూ పంపుతున్నాను. వాటిని ఫుల్లుగా కొట్టేసేయ్ తండ్రీ. నీ పిల్లలకు ఇష్టమైన క్రికెట్ కిట్లు కూడా అందుతాయ్ స్వామీ. నీ భార్యకు ప్రాణసమానమైన బంగారం కూడా వస్తుంది స్వామీ. వాటిని పోలీసులు సైంధవుల్లా అడ్డుకుంటున్నారు స్వామీ. ఆ బెడద లేకుంటే ఈపాటికే నీకు చేరేవి. స్వామీ మనలో మాట. ఐదేళ్ల అనంతరం చేతులు జోడించి వేడుకుంటున్నా స్వామీ! నాకు ఒక్కటంటే ఒక్క వరం ఇవ్వకూడదా స్వామీ! నాకు తెలుసు నా ఓటరు స్వామి బోళా శంకరుడని. నాలుగు పచ్చనోట్లు, రెండు సీసాలకే భక్తుల కోర్కెలు మన్నిస్తాడని. సరేగానీ స్వామీ! ఈ ఒక్కసారికి నాయందు దయవుంచు. నా చిరు కానుకలు స్వీకరించు. ప్రతిగా నాకు ఓటేసేయ్ స్వామీ. మళ్లీ ఐదేళ్ల వరకు నీకు కనిపిస్తే ఒట్టు స్వామీ. అయితే స్వామీ మందు మత్తులో ప్రత్యర్థికి ఓటు వేసి నా కొంప ముంచకు స్వా...మీ...

♦ ♦ ♦

అదేంటో విచిత్రం! అభ్యర్థి నోటి నుంచి చివరి మాటలు వెలువడుతుండగానే... ఓటరు స్వామి కుర్చీలోంచి ఠక్కున మాయమయ్యాడు. "ఇంతకీ ఓటరు స్వామి ఎందుకలా మాయమయ్యాడు? అభ్యర్థి చేసిన పూజలో ఏదైనా లోపముందా? లేక అడగరానిది ఏదైనా అడిగాడా? తెలిసినా చెప్పకపోయావో నీ తల వెయ్యి వక్కలవుతుంది" అనడానికి ఇక్కడ విక్రమార్కుడు లేడు. చెట్టెక్కడానికి శవమూ లేదు. కానీ ఓటరు ఎందుకు మా..య..మ..య్యా...డు?!

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	3
స్ఫూర్తి	...	4
క్రైమ్‌కథ	...	7
రుచి	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
విజ్ఞాన వీచిక	...	20
నవ్వుల్ పువ్వుల్	...	21
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

సీరియల్ ...8
గని

ఆరోగ్యం ...10
పిల్లల్లో వినికిడి శక్తి మళ్లీ వస్తుందా

కథ ... 18
సంధ్యా సౌందర్యం

కూల్‌కూల్‌గా ... 22
స్వర్గఫలం కర్బూజా



స్నేహ మాట చద్దిమూట

ఆదివారం అనుబంధంలో ప్రతివారం ఇస్తున్న మనలో మాట బావుంటోంది. ఇది పెద్దలు కట్టి ఇచ్చే చద్దిమూటలా వుంది. ప్రతివారం మేం తప్పకుండా చదువుతాం. వాస్తవాలను చక్కగా తెలియచేస్తున్నందుకు స్నేహకు ధన్యవాదాలు. అసలు విషయం మరిచాం. ఈవారం ఏప్రిల్ ఫూల్ మీద రాసిన మాట చక్కగా వుంది. ఎన్నికల సందర్భంగా నాయకులు ఎలా ఫూల్ చేయాలని చూస్తారో చక్కగా చెప్పారు. నిజమే కదా! ప్రతిసారి ఎన్నికలప్పుడు కనపడడం వరాలు ఇవ్వడం తర్వాత ఫూల్ అనడం పరిపాటి అయిపోయింది. ఈ మాట ద్వారా పాఠకులను జాగృతం చేసినట్లైంది.

అన్నపూర్ణ.ఎమ్,
మాధవీలత.కె, వికారాబాద్.

పిల్లలు హ్యాపీ

స్నేహలో వస్తున్న హ్యాపీ బర్త్‌డే, కలం స్నేహం చూసుకుని పిల్లలు తెగ మురిసిపోతున్నారు. అందులో వారి కలర్‌ఫొటోలు రావడం వారిని ఎంతో ఖుషీ చేస్తోంది. ఈవారం కలం స్నేహంలో పిల్లల ఫొటోలు ఎక్కువ పెట్టినట్లు అనిపించింది. ఏమైనా రెండు పేజీలు బాగా ఆకట్టుకుంటున్నాయి. అయితే బాల నేస్తాలు కూడా రంగుల్లో ఇస్తే బాగుంటుందికదా. కాస్త పిల్లల వైపు నుంచి ఆలోచించండి ప్లీజ్.

ఎస్.వెంకట్, కపిల్,
సుకుమార్, అనిత, ముదినేపల్లి.

కవితలు పెంచాలి

మాది కవి కుటుంబం. కవితలంటే చెవి కోసుకునే రకం. ఆదివారం పుస్తకంలో కవిత్వమ్ కాలమ్ వస్తున్నందుకు మేమెంతగానో పొంగిపోయాం. కాకపోతే మరీ ఒక పేజీనే వస్తున్నందుకు బాధగా వుంది. పేజీలు పెంచితే బావుంటుందికదా. మీ ఇబ్బందులేంటో మాకు తెలియదు. కనీసం ఇంత వరకైనా ఇస్తున్నందుకు సంతోషం. మాకు జోక్స్ ఎంతగానో నచ్చుతున్నాయి. వాటిని ఇంకా ఎక్కువగా ఇవ్వండి. ప్రతి జోక్‌కి బొమ్మ పెట్టడం సూపర్‌గా వుంది. చదివించేలా...నవ్వించేలా వున్నాయ్! మొత్తానికి ఇలాంటి జోక్స్ మరిన్ని రావాలి. మేం నవ్వాలి.

టి. వీరభద్రరావు,
సుకన్య, కృష్ణాజిల్లా.

అమెరికాలో వారాంతం ఇలానా!

ఈవారం స్నేహలో వచ్చిన అంశాలు బాగున్నాయి. అమెరికాలో వారాంతాల్ని ఎలా జరుపుకుంటారన్న విషయమై మాకు చాలా విషయాలు తెలియచెప్పారు. వారానికి సరిపడా వస్తువులను ఆ రెండు రోజుల్లో కొనుక్కోవడం, పిల్లలకు వినోదాన్ని అందించేలా బయటకు తీసుకెళ్లడం మంచి విషయాలే. పండుగలు వచ్చినప్పుడు వారాంతాలతో కలుపుకుని చేసుకోవడం చదివి ఆశ్చర్యపోయాం. మరి బిజీ లైఫ్‌లో తప్పదుకదా. సర్దుకుపోవాలి. ఇంత మంచి విషయాలను అందించిన వసంతకుమారి గారికి ధన్యవాదాలు.

చంద్రమతి, అనుపమ,
హైదరాబాద్.

మాలపల్లి నిజంగా స్ఫూర్తిప్రదాత

స్ఫూర్తినిచ్చిన పుస్తకాలను ఇవ్వడం చాలా బావుంది. వి.శ్రీనివాసరావుగారికి స్ఫూర్తినిచ్చిన పుస్తకం మాలపల్లి అని చదివి చాలా సంతోషించాం. నిజంగా ఆపుస్తకాన్ని ఒకసారి చదివినప్పటికీ ఈవిధంగా ఆలోచించలేకపోయాం. ఇది చదివాక మళ్లీ చదవాలని పుస్తకం బయటికి తీశాను. అయితే ఇందుకు చాలా శ్రమపడాల్సి వచ్చిందనుకోండి. ఎక్కడో దుమ్ముకొట్టుకుపోయిన పుస్తకాన్ని తీయడమంటే సులభం కాదుకదా. మొత్తం మీద మాకు ఈ పుస్తకంలోని విషయాలను ఎలా అర్థంచేసుకోవాలో తెలియచెప్పినందుకు ఎంతో సంతోషంగావుంది.

ఎం. వివేకానంద్, సుదర్శన్,
గుంటూరు.

ఆయారాం... గయారాం

ఈవారం కవర్ స్టోరీ చదివాక ఆయారాం గయారాంల పట్ల అసహ్యం కలిగింది. అంతక ముందు కూడా వారిని చీదరించుకున్నప్పటికీ ఈసారి మరింత ఏహ్యాభావం కలిగింది. అసలు రాజకీయాలే కుళ్లిపోతున్నాయ్. మరీ ఇలాంటి వారి గురించి చదివాక మనం ఎన్నుకుంటోంది వీరినా? అనిపిస్తోంది. అలాంటివారికి రెండవసారి ఓటు వేయకపోవడమే మంచిది. అప్పుడు కానీ వారికి సిగ్గురాదు. ఇది చూసి భవిష్యత్తులో మరెవరూ ఇలా చేయడానికి సాహసించరు. ఏదేమైనా మంచి స్టోరీ ఇచ్చిన కోటేశ్వరరావుగారికి



అభినందనలు. ధన్యవాదాలు.

సువర్చల,
కరుణ, ఫణి, విజయవాడ.

సీరియల్ ఇస్తున్నందుకు సంతోషం

త్వరలో సీరియల్ ఇవ్వబోతున్నారని తెలిసి చాలా సంతోషించాం. అసలు ఆ సీరియల్ కథ ఎలా వుంటుందా? అని చాలా ఆతృతగా వుంది. ఏమైనా మా అందరికీ నచ్చేదే ఇస్తారని మాకు తెల్సుకదా. అందుకు ప్రజాశక్తి యాజమాన్యానికి చాలా చాలా థ్యాంక్స్. మంచి ఆర్టిస్టుతో చక్కటి బొమ్మలు వేయించి చక్కగా సీరియల్ అందిస్తారని ఆశిస్తూ...

పాపారావు, ఇందుమతి,
వినుకొండ.

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. ఆకర్షణీయమైన పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

కవిత్వమ్

నిజమే కవిని కాను

- ఆర్.డబ్ల్యు.జె విజయ కుమార్

నిజమే చెబుతున్నా
కవిత్వం వ్రాయడం నాకసలు చేతకాదు.

ప్రేమోన్మాదం తలకెక్కి,
సుకుమార కుసుమాల కుత్తుకలను తెగగోసేవాళ్లను.
కామంతో కైపెక్కి,
పసిమొగ్గల సున్నిత దేహాలను చిదిమేసేవాళ్ళను
దుర్భాషలాడడమే వచ్చు నాకు.

మతం పేరుతో మానవత్వం పీక నులిమేవాళ్ళను
కులం పేరుతో సమతాభావం శీలం చెరిచేవాళ్ళను
భాషా-ప్రాంతీయతత్వాల సంకుచితత్వాలు రేపి
అన్నదమ్ముల మధ్య విభజన రేఖలు చిత్రించేవాళ్లను
నిలదీసి ప్రశ్నించడమే తెలుసు నాకు.

ఉగ్రవాద జ్వాలల్లో దగ్ధమైనవాళ్ళు
రహదారుల రక్తదాహానికి బలియైన వాళ్ళు
చారెడు నేలకోసం తల పగిలినవాళ్ళు
ప్రపంచీకరణ పన్నిన ఉచ్చులో చిక్కి
దారికానక దిక్కుతోచక విలవిలలాడేవాళ్ళు
వీరందరి తరుపున గళమెత్తి నినదించడమే చేతనౌను
నాకు.

ఆత్మను మెలిపెడుతోన్న వేదనలను,
అందమైన భాషలోకి అనువదించలేను
గుండెలను మండిస్తున్న వాస్తవాలకు
అలంకారాల సుగంధాలను అద్దలేను
ఆకలికేకలకు -ఆర్తనాదాలకు
సుందర పదబంధాలను సృష్టించలేను
గుండెలవిసేలా రోదించడమే వచ్చు నాకు
ఎదురుతిరిగి ప్రశ్నించడమే తెలుసు నాకు
గొంతు చించుకు నినదించడమే చేతనౌను నాకు.

దీన్నే కవిత్వమంటున్నారు మీరు
నిజమే చెబుతున్నా నేను కవిని కాదు
కవిత్వం వ్రాయడం నాకసలు చేత కాదు.

చలిరాత్రి

- గవిడి శ్రీనివాస్

స్వేచ్ఛను తొడిగి పక్షిలా
అచ్చం అలానే
నేను కదులుతుంటాను
జ్ఞాపకాల్లో తడుస్తూ
ఋతువుల్లో సౌందర్యాన్ని
హృదయాంతరాల్లో నిక్షిప్తం చేసి
అరమోడ్పు చూపులతో విస్తరిస్తుంటాను
మంచు జల్లుల్లో తడిసిన
కళ్ళను నిమురుతూ
సూర్యోదయాల్ని
సూర్యాస్తమయాల్ని
వెంటేసుకు తిరుగుతుంటాను
వీచే గాలి అలల్లో
ఊగే చెట్టు కొమ్మనవుతుంటాను
ఆకాశం నా కళ్ళల్లో మెరుస్తుంది
చూడాలేగానీ రంగుల దృశ్యాలు
వర్ణనాతీతాలు
అనుభూతి చెందనిదేదీ
హృదయాన్ని కదిలించలేదు

ఈ సాయంకాలపు కొబ్బరి చెట్టు
ముసుగు సూరీడు
హరివిల్లుగా వొంగి
సాగిపోతున్న పక్షులు
అనుభూతుల్ని అనుభవాల్ని
విడిచిపోతున్నాయి
ఈ సన్నని గాలిలో ఈదుతూనే వుంటాను
చక్కిలి గింతలు పెట్టిన
గాలి సొగసరి
చలిరాత్రి
అరచేతుల్లో హృదయాన్ని పెట్టిన
గాలి
తెలియని తీరాల్లో నిలబెడుతుంది
కౌగిలించాలే గానీ
నిస్సిగ్గుగా ప్రేమనందిస్తుంది
చలిరాత్రి
బోర్లా పడుకుని
జాలువారిన కలల్లో
నిశ్శబ్ద ఆలింగనం
ఒక తీయని అనుభూతి.



స్ఫూర్తి

నూతనోత్తేజం నింపిన జైత్రయాత్ర

సారంపల్లి మల్లారెడ్డి
రైతుసంఘం కార్యదర్శి,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

జపాన్ సామ్రాజ్యవాదుల నుండి, కొమిన్‌టాంగ్ సైన్యాలనుండి, స్థానిక భూస్వాములనుండి చైనాకు విముక్తి కల్గించడంలో చూటే పాత్ర కీలకమైంది. తనకున్న కుటుంబ సంబంధాలను కూడా పూర్తిగా వదులుకొని తన జీవితమంతా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి, ప్రజల విముక్తికి త్యాగం చేసిన మహనీయుడు. శత్రువుతో పోరాడటమేగాక "ఐక్య సంఘటన"లను ఏర్పాటుచేసి ఉమ్మడి శత్రువును ఓడించిన తర్వాత వర్గ శత్రువును ఎలా ఓడించాలో ఈ జైత్రయాత్ర స్పష్టం చేస్తుంది. సరిగ్గా ఇదేవిధానాన్ని అనుసరించడం ద్వారా వరంగల్లు జిల్లాలో సిపిఐ(ఎం) పార్టీని విస్తృతపర్చాం. కార్యకర్తలతో, ప్రజలతో ఎలా వుండాలో వివరించిన పుస్తకం ఇది.

1983లో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ – నక్సలైట్లు, పోలీసులు మరియు భూస్వాములు కలిసి సిపిఐ(ఎం) పార్టీని జిల్లాలో నామరూపాలు లేకుండా చేయాలని పెద్దయెత్తున నిర్బంధ కాండ సాగిస్తున్న రోజులవి. సిపిఐ(ఎం) నాయకత్వంపై వేలాది కేసులను బనాయించారు. అనేకమంది కార్యకర్తలు అజ్ఞాతంలో వున్నారు. అందులో నేను కూడా వున్నాను. ఆ సందర్భంగా ఎగ్నెస్ స్మెడ్లీ రచించిన "జైత్రయాత్ర" (జనరల్ చూటే జీవిత పథం) చదివాను. నిరంతరం నిర్బంధాలతో సతమతమవుతున్న పరిస్థితుల్లో ఈ పుస్తకం నూతనోత్తేజాన్ని కల్గించింది. కమ్యూనిస్టు అనేవాడు విరామంలేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి నిర్బంధాలు వచ్చినా తట్టుకొని నిలబడాలన్న దీక్ష కల్గింది. మొత్తం కుటుంబం తలా ఒకదిక్కు అజ్ఞాతంలో వున్నా శత్రువుతో పోరాడటంలో జనరల్ చూటే సల్పిన పోరాటం మహా గొప్పది.

1961లో నాకు పార్టీతో సంబంధాలు ఏర్పడ్డాయి. 1956–57లో పదోతరగతి ఉత్తీర్ణుడైన తర్వాత కుటుంబ పరిస్థితుల దృష్ట్యా చదువును ఆపివేయాల్సివచ్చింది. మా గ్రామం తిమ్మంపేట. నర్సంపేట నియోజకవర్గంలో వుంది. మా గ్రామంలోని భూస్వాములు, కరణం – మాలి పటేల్ కుటుంబాలు మొత్తం గ్రామాన్ని తమ చేతుల్లో పెట్టుకొని పేద ప్రజలపై దోపిడీ సాగించారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా వుండేది. అలాంటి కంచుకోటను బద్దలు కొట్టేవిధంగా 1961 చివర కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. 1962లో జరిగిన ఎన్నికల్లో గ్రామంలోని పేదలు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థికి మొదటిసారిగా ఓట్లు వేశారు. నాడు పోటీచేసిన పార్టీ అభ్యర్థి అర్షనపల్లి వెంకటేశ్వరరావు గెలుపొందారు. ఆ గెలుపు స్ఫూర్తితో నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధి సాగింది.

1964లో సిపిఐ(ఎం) పార్టీ ఏర్పాటుతో అందులోకి రావడం జరిగింది. ఉద్యమ పెరుగుదలను నిరోధించడానికి 1974 నుండి 1984 వరకు పెద్దయెత్తున నిర్బంధకాండ సాగింది. దాదాపు 40మంది కార్యకర్తలు శత్రువులచే హత్యకు గురయ్యారు. మూడు వేల మందిపై బెయిలు అనుమతిపొందని కేసులు బనాయించారు. జిల్లాలో ఇంత నిర్బంధం సాగుతున్నా కార్యకర్తలు, ప్రజలు ఆ నిర్బంధానికి ఎదురుగా నిలిచారు. 1982లో ప్రథమముద్రణ జరిగిన "జైత్రయాత్ర" గ్రంథాన్ని చదవాను.

"మనం పోరాడినా, పోరాటం విరమించినా మరణిస్తాం. కాబట్టి

పోరాడదాం". "మనం ప్రజలకు ద్రోహం చేయకూడదు. వాళ్ళకు మనం ఒక మహత్తరమైన ఆశ కల్పించాం. వాళ్ళు మనమీద గొప్ప విశ్వాసం పెట్టుకున్నారు. ఆ విశ్వాసానికి మనం అంకితం కావాలి." సన్‌యెట్ సేన్ మరణానంతరం కొమిన్‌టాంగ్ పార్టీకి చాంగ్ కైషేక్ నాయకత్వం వహించి విప్లవాన్ని తప్పుదారిలో నడిపించడానికి ప్రయత్నిస్తున్న సందర్భంగా కొమిన్‌టాంగ్ సైన్యంతో పోరాడాలని చూటే ఉద్బోధించిన మాటలవి. విప్లవం పేరు చెప్పి పోరాటాలు చేసేవారంతా విప్లవవాదులు కానట్టే నాడు వరంగల్ జిల్లాలో సిపిఐ(ఎం) పార్టీపై అందరూ కలిసి సాగించిన నిర్బంధం దాదాపు అలాంటిదే.

"ఒకటవ నల్లమందు యుద్ధంలో చైనాకు ఓటమి సంభవించి అర్థవలస దేశంగా మారింది. ఎక్కడ చూసినా ఆకలి, పస్తులు సర్వసాధారణం. చూటే పెదనాన్న ఇతనిని చదివించడానికి పాఠశాలకు పంపించారు. బడిలో 16మంది మాత్రమే వుండేవారు (మా గ్రామంలో కూడా పాఠశాలలో నాతో సహా ఏడుగురు మాత్రమే చదువుకొనేవారు). అర్థవలస దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఈతిబాధలను తొలగించటానికి డాక్టర్ సన్-ఎట్‌సేన్ నాయకత్వాన రిపబ్లికన్‌లు అనేక పోరాటాలు సాగిస్తు వస్తున్నారు. బాక్సర్ తిరుగుబాటుతో పరిస్థితులు దుర్భరంగా తయారయ్యాయి. ఒకే సంవత్సరంలో ఆరు, ఏడు సార్లు శిస్తులు వసూలు చేసేవారు. 1907లో సన్-ఎట్‌సేన్ విప్లవ సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేశారు. జర్మనీలో ఉండగా జపాన్ భాష నేర్చుకోమని టీచర్ చెబితే, జపాన్ వ్యతిరేకతతో ఆ భాష నేర్చుకోవడానికి నిరాకరించాడు. జపాన్ టీచర్ అంటేనే చీదరించుకొనేవాడు. చదువు పూర్తయిన తర్వాత సంవత్సరానికి 150 డాలర్ల వేతనంతో బిజినెస్ మేనేజర్‌గా ఇలింగ్స్‌యస్ గ్రామంలో ఉన్నాడు. 1908లో సైన్యంలో చేరడానికి ప్రయత్నించగా కుటుంబం పూర్తిగా వ్యతిరేకించింది. అయినా తన 22వ యేట మిలటరీ అకాడమీలో చేరాడు. అకాడమీలో చేరాక రిపబ్లికన్ రహస్య సంస్థ సభ్యుడిగా చేరాడు. ఆ సంస్థలో సభ్యుడుగా చేరాలంటే తన రక్తంతో ప్రమాణ పత్రంతో సంతకం చేయాలి. ఇద్దరు జమీందార్లు కావాలి. మొదటిసారి జమీన్‌దార్లు దొరకలేదు. 1911లో జర్మనీలో ఉండగా చౌ -ఎన్‌లై చొరవతో కమ్యూనిస్టు సభ్యుడిగా చేరాడు.ఆతర్వాత చైనా నుండి పూర్తికాలం సభ్యుడిగా ఆమోదం లభించింది.

చూటే వివాహం- చూ-పెన్‌తో జరిగింది. ఆమె చెంగ్డులో చదువుకుంటుండగా వివాహం జరిగింది. వివాహానంతరం చదువు కొనసాగించింది. చూటే మిలటరీ అకాడమీలో ఉండేవాడు. వారానికొకసారి మాత్రమే భార్యాభర్తలు కలుసుకొనేవారు. వీరికి మగపిల్లవాడు జన్మించాడు. కొంత కాలానికి భార్య టైఫాయిడ్‌తో మరణించింది. తల్లి లేని పిల్లవాణ్ని స్నేహితుల వద్ద వదిలి వెళ్ళారు. ఈ దుఃఖ సమయంలోనే సుప్రీం కమాండర్‌ల నుంచి పిలుపు వచ్చింది. 1916లో రెండు బ్రిగేడ్‌ల సైన్యంతో చూటే సెచువాన్ వైపు వెళ్ళారు. స్నేహితుల వత్తిడితో రెండవ పెళ్ళికి అంగీకరించి 'వుయూలాన్'ను రెండవ పెళ్ళి చేసుకున్నారు. ఇద్దరికి సంగీతంపై మక్కువ ఎక్కువ. తన తల్లి లేని పిల్లవానితో ఈమె అత్యంత సన్నిహితంగా మెలిగింది. వివాహితులైన తన ఇద్దరు తమ్ముళ్ళను కుటుంబం వారించినా మిలటరీ అకాడమీలో పెట్టాడు. వారు 1919లో యుద్ధ ప్రభువులతో జరిగిన యుద్ధంలో మరణించారు. 13 సంవత్సరాల తర్వాత భార్య, బిడ్డను సెచువాన్ ప్రభువులు హత్య చేశారు.

పెంకింగ్ విశ్వవిద్యాలయ ఆచార్యులయిన ప్రొఫెసర్ చెన్‌దూ జియాని కార్యదర్శిగా చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. 1 జూలై 1921 న పార్టీ అవతరించింది. నాడు రైల్వే కార్మికుల పోరాటాలు సాగాయి. 8 గంటల పనిదినాన్ని సాధించారు.

మాతృదేశ విమోచనానికి కిటుకు ఏమిటో అన్వేషించడానికి విదేశాలు వెళ్ళారు. మార్సెయిల్స్ తర్వాత ఫ్రాన్స్, జర్మనీల్లో పర్యటనలు చేశారు. అన్ని దేశాల్లో చైనాలాగే దారిద్ర్య పరిస్థితులున్నాయి. ఫ్రాన్స్‌లో చౌఎన్‌లై కార్యదర్శిగా చైనా కమ్యూనిస్టు పార్టీ శాఖ ఏర్పరిచారు. చౌఎన్‌లై చూటే కంటె 10 సంవత్సరాలు చిన్నవాడు. చూటే పూర్తికాలం సభ్యుడిగా అయిన తర్వాత నిరంతర అధ్యయనం సాగించాడు. కమ్యూనిస్టు పార్టీ మ్యానిఫెస్టో - సాహిత్యం - చైనా కమ్యూనిస్టు పత్రిక "గైడ్" అధ్యయనం చేశారు. జర్మన్ భాష నేర్చుకున్నారు. 1924లో బెర్లిన్ వెళ్ళాడు. జాతీయ ఐక్యసంఘటన కోమింటాంగ్ రూపుదిద్దుకోవడం కొత్త అంశంగా చూటే భావించాడు. డాక్టర్ సన్ ఇందుకు మూడు ప్రతిపాదనలు చేశాడు. 1. కమ్యూనిస్టు పార్టీతో సహకారం 2. కార్మిక -కర్షక ప్రయోజనాల కొరకు కృషి 3. సోవియట్ యూనియన్‌తో మైత్రి పై మూడు ప్రతిపాదనలను చూటే అంగీకరించాడు. దున్నేవాడికే భూమి, కౌలు రేటు నాలుగోవంతుకు తగ్గింపు పోరాటాలు కొనసాగాయి. రైతు సంఘాల ఆత్మ రక్షణ దళాలు ఏర్పడ్డాయి. భూస్వాములు కిరాయి మూకలతో కలసి రైతాంగంతో యుద్ధానికి దిగారు. బెర్లిన్‌లో చూటే తాను నిర్వహించే పత్రికకు ముద్రణాలయం లేకపోవడంతో స్టెన్సిల్‌తో నకళ్ళు తీయించి పంపిణీ చేశాడు. ఆయనే వ్యాసాలు సేకరించేవాడు. రోనియో తిప్పేవాడు. ఆఫీస్ బాయ్ నుంచి మేనేజర్ వరకు ఆయనే. డాక్టర్ సన్ 40 సంవత్సరాలు చైనా విముక్తికి పోరాడి 1925 మార్చి 12న పెకింగ్‌లో మరణించాడు. అయిన మరణంతో కోమింటాంగ్ పార్టీలో ముఠాలు, వర్గాలు తలెత్తాయి. అయిన నిర్మించిన విప్లవ కట్టడాన్ని కూల్చడానికి ఆ వర్గాలు ప్రయత్నించాయి. అనంతర కాలంలో ఈ

చూటే వివాహం చూ-పెన్‌తో జరిగింది. ఆమె చెంగ్డులో చదువుకుంటుండగా వివాహం జరిగింది. వివాహానంతరం చదువు కొనసాగించింది. చూటే మిలటరీ అకాడమీలో ఉండేవాడు. వారానికొకసారి మాత్రమే భార్యాభర్తలు కలుసుకొనేవారు. వీరికి మగపిల్లవాడు జన్మించాడు. కొంత కాలానికి భార్య టైఫాయిడ్‌తో మరణించింది. తల్లి లేని పిల్లవాణ్ని స్నేహితుల వద్ద వదిలి వెళ్ళారు. ఈ దుఃఖ సమయంలోనే సుప్రీం కమాండర్‌ల నుంచి పిలుపు వచ్చింది. 1916లో రెండు బ్రిగేడ్‌ల సైన్యంతో చూటే సెచువాన్ వైపు వెళ్ళారు.

పార్టీకి చాంగ్- కై షేక్ నాయకుడుగా ఉన్నాడు. కమ్యూనిస్టు పార్టీని నాశనం చేయబూనుకున్నాడు.

ఇదే కాలంలో బెర్లిన్‌లో బహిరంగ సభలో పాల్గొన్ననేరానికి చూటేకి పది రోజులు జైలు శిక్ష అనంతరం 24 గంటల్లో జర్మనీ వదిలిపెట్టి వెళ్ళాలని ఆదేశించారు. 1922లో జర్మనీ వెళ్ళిన ఇతను బహిష్కరణతో 1926లో జర్మనీ వదిలిపెట్టాడు.

మావోసేటుంగ్ నిర్మించిన రైతాంగ ఉద్యమ దాటికి తట్టుకోలేక భూస్వాములు పలాయనం చిత్తగించారు. స్త్రీలపై అత్యాచారాలు, సజీవ సమాధి, కార్మవర్గంపై దాడులు కొనసాగించారు. చూటే అటు కోమింటాంగ్ కేంద్ర కమిటీ సభ్యుడుగాను, ఇటు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగాను ఉన్నాడు. ఎప్పటికప్పుడు దళాలను నిర్మించి చాంగ్ - కై షేక్‌కు దుష్ట విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగించాడు. 1927 లో దేశంలో 50 వేల కమ్యూనిస్టులు మరియు 35 వేల మంది కమ్యూనిస్టు యవజన సంఘ సభ్యులున్నారు.

మురికి కారుతూ బట్టలు మాసిపోయి, చినిగిపోయి భయానకంగా ఆకలితో పీక్కుపోయి ఉన్నాయి. అయిన ధృడంగా నిలబడి పోరాటాలు సాగించారు. ఒక్కో దళంలో ఒకరు సైనిక దళాధిపతిగా మరొకరు రాజకీయ కమీస్సార్‌గా నిర్ణయించబడ్డారు. ప్రతి దళంలో రాజకీయ కమీస్సార్ వారికి విద్యాబోధన "కమ్యూనిస్టు ప్రణాళిక" ఎత్తుగడలు చెప్పాలి. శత్రు పక్షం నుండి లొంగిపోయిన వారిని కాల్చిచంపడం కాకుండా వారికి రాజకీయ శిక్షణ గరిపి తనవైపు వేలాది మంది శత్రు సైనికులను తిప్పుకున్నాడు. విజయం సాధించిన అన్నిపట్టణాల్లో, గ్రామాల్లో సోవియట్‌లు ఏర్పాటు చేశారు. భూములు పంపిణీ చేశారు. కోమింటాంగ్ సైన్యంతో ఎర్రసైన్యం తలపడింది. వేలమంది ఎర్రసైనికులు మరణించారు. చూటే భార్య 'వుయూలాన్' శత్రువులకు పట్టుపడింది. ఆమెను చిత్రహింసలు పెట్టి శిరచ్ఛేదం చేశారు. కొంతకాలానికి అతనికి కుమారుడ్ని కూడా సైనికులు చంపివేశారు. తిరిగి ఒంటరివాడు అయ్యాడు. సైనిక ఎత్తుగడలతో శత్రువులను తికమకపెట్టారు.

1. శత్రువు మీదకి వస్తున్నప్పుడు తిరోగమించారు. 2. శత్రువు ఆగి సేద తీర్చుకుంటున్నప్పుడు వేధించారు. 3. శత్రువు యుద్ధం తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పుడు దాడి చేశారు. 4. శత్రువు తిరోగమిస్తున్నప్పుడు వెంటాడాలి. వీటితో పాటు మూడు క్రమశిక్షణ సూత్రాలను పాటించారు. 1. ఆదేశాలకు విధేయత 2. ప్రజల వద్దనుండి సూది, దారం సైతం తీసుకుపోకూడదు. 3. స్వాధీన పరుచుకున్న సరుకును అప్పగించాలి. రాత్రి పడకున్న ఇంట్లో నుంచి వెళ్ళేటప్పుడు తలుపు చెక్కలు, ఎండుగడ్డి తిరిగి ఇచ్చి వేయాలి. ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలి. సాధ్యమైనంతవరకు సహాయపడాలి. అరువు తీసుకున్న వస్తువులను తిరిగి ఇవ్వాలి. నష్టపరిచిన వస్తువుకు న్యాయంగా చెల్లించాలి. వ్యాపార వ్యవహారాల్లో నీతిగా ఉండాలి. పరిశుభ్రంగా ఉండాలి. బహిర్భూమికి వెళ్ళినప్పుడు ఇండ్లకు దూరంగా గుంట తవ్వి, లేచి వచ్చేటప్పుడు పూడ్చి రావాలి. స్త్రీలను హింసించరాదు, ఖైదీలను హీనంగా చూడరాదని 8 నియమాలను రూపొందించుకున్నారు. పై విధానాల వల్ల చివరకు శత్రు సైనికులు కూడా చూటే సైన్యంలో చేరిపోయారు.

1929 చివర్లో కాంగ్ కే - చిన్‌ను నలభై మూడో యేట వివాహం చేసుకున్నారు. ఆమె రైతుబిడ్డే. రైతాంగ విప్లవ దళాల్లో పనిచేసేది.

1934 అక్టోబరు 15న సైన్యంలో లాంగ్‌మార్చ్ ప్రారంభమైంది. 1936 డిసెంబరు 3న ముగిసింది. ఈ మహా ప్రస్థానంలో జనరల్ చూటే అన్ని యూనిట్‌లను తనిఖీ చేసేవాడు. ప్రతి ఒక్కరిని ఉల్లాసపరిచేవాడు. నిరాశపడడం అన్నది ఆయన నిఘంటువులో లేదు. కియాంగ్సి, ఫ్యూకిన్ నుంచి పశ్చిమోత్తర చైనాకు సాగిన ఈ సుదీర్ఘ యాత్ర ఎనిమిది వేల మైళ్ళు సాగింది. టిబెట్- చైనా సరిహద్దు ప్రాంతాల్లో వందలమైళ్ళు విస్తరించిన గడ్డి భూముల గుండా యాత్ర సాగింది. రక్తం గడ్డ కట్టే చలిలో పదిరోజుల పాటు ఈ యాత్ర సాగింది. వేలాదిమంది ఎర్ర సైనికులు మరణించారు. విముక్త ప్రాంతాలలో సోవియట్లు ఏర్పాటు చేశారు. లాంగ్‌మార్చ్ ముగిసేనాటికి ఎర్రసైన్యం 80 వేలకు పెరిగింది.

చైనాపై జపాన్ దురాక్రమణ సాగించిన సందర్భంగా "ఐక్య సంఘటన" ఏర్పాటుకు కృషి చేశారు. జపాన్ సామ్రాజ్యవాదుల నుండి, కొమిన్‌టాంగ్ సైన్యాలనుండి, స్థానిక భూస్వాములనుండి చైనాకు విముక్తి కల్గించడంలో చూటే పాత్ర కీలకమైంది. తనకున్న కుటుంబ సంబంధాలను కూడా పూర్తిగా వదులుకొని తన జీవితమంతా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి, ప్రజల విముక్తికి త్యాగం చేసిన మహనీయుడు. శత్రువుతో పోరాడటమేగాక "ఐక్య సంఘటన"లను ఏర్పాటుచేసి ఉమ్మడి శత్రువును ఓడించిన తర్వాత వర్గ శత్రువును ఎలా ఓడించాలో ఈ జైత్రయాత్ర స్పష్టం చేస్తుంది. సరిగ్గా యిదేవిధానాన్ని అనుసరించడం ద్వారా వరంగల్లు జిల్లాలో సిపిఐ(ఎం) పార్టీని విస్తృతపర్చాం. కార్యకర్తలతో, ప్రజలతో ఎలా వుండాలో వివరించిన పుస్తకం ఇది.

నేటి విప్లవకారులు ఆ త్యాగస్ఫూర్తితో పని చేసినప్పుడే మనం ఆశించిన లక్ష్యాన్ని చేరగల్గుతామనడంలో సందేహంలేదు.

★



సిపిఐ(ఎం) పార్టీని జిల్లాలో నామరూపాలు లేకుండా చేయాలని పెద్దయెత్తున నిర్బంధ కాండ సాగిస్తున్న రోజులవి. సిపిఐ(ఎం) నాయకత్వంపై వేలాది కేసులను బనాయించారు. అనేకమంది కార్యకర్తలు అజ్ఞాతంలో వున్నారు. అందులో నేను కూడా వున్నాను. ఆ సందర్భంగా ఎగ్నెస్ స్మెడ్లీ రచించిన "జైత్రయాత్ర" (జనరల్ చూటే జీవిత పథం) చదివాను. నిరంతరం నిర్బంధాలతో సతమతమవుతున్న పరిస్థితుల్లో ఈ పుస్తకం నూతనోత్తేజాన్ని కల్గించింది. కమ్యూనిస్టు అనేవాడు విరామంలేకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి నిర్బంధాలు వచ్చినా తట్టుకొని నిలబడాలన్న దీక్ష కల్గింది. మొత్తం కుటుంబం తలా ఒకదిక్కు అజ్ఞాతంలో వున్నా శత్రువుతో పోరాడటంలో జనరల్ చూటే సల్పిన పోరాటం మహా గొప్పది.

క్రైమ్ కథ

రుమాలు

ఎందుకో
ఈమధ్య నేరాలు చేయనని చెప్పడమే కాకుండా
నారహస్యాలు బయటపెట్టకుండా ఉండాలంటే లక్షల్లో డిమాండు
చేశాడు. దాంతో వాడిని చంపడం సరైన మార్గమని వాడి ఇంటికి వెళ్లి ఇద్దరం
బాగా తాగాక నేనే వాడిని పొడిచేశాను. ఒక్క ఆధారం వదలకుండా తాగిన
సీసాలు, గ్లాసులు అక్కణ్నించి తీసుకుని పోయాను. నావేలి ముద్రలు
మీకు ఎలా చిక్కాయో నాకు అర్థం కావడంలేదు"

- యర్నాగుల సుధాకరరావు

"ఆ లంకంత కొంపకు కాపలాగా ఉంటున్న తేజ్‌సింగ్ ఎలా చంపబడ్డాడు. పెద్దకొంపలో ఎవరూ ఉండడంలేదు. ఆకొంప యజమానులు ఎక్కడో ఢిల్లీకి పరిమితం అయ్యారు. ఇక్కడ తేజ్‌సింగ్ చిన్నగదిలో జీవిస్తుండేవాడు. అతడు చచ్చిపోయినట్టు పోస్టుమాన్ చెబితే గాని తెలియలేదు" ఆచుట్టుపక్కల ఉన్న జనాలకు పోలీసులు ప్రశ్నలు గుప్పించారు. తేజ్‌సింగ్ హత్యావార్త పోలీసులు చెప్పేవరకు అక్కడివారికి తెలియనేలేదు. పోస్టుమాన్ తేజ్‌సింగ్‌కు మనిఆర్డర్ ఇవ్వడానికి లోపలకి రాగా గదిలో రక్తపు మడుగులో పడున్న తేజ్‌సింగ్ కన్పించడం ఆవెంటనే అతడు ఫోన్‌లో పోలీసులకు తెలియచేయడం జరిగింది. ఏమైనా అనుమానింపదగ్గ వస్తువులు దొరుకుతాయేమోనని పోలీసులు ఆగదిలో వెతికారు. పడున్న చాలా సిగరెట్టు పీకలు చూశాక అర్థమైంది. హంతకుడు హత్య జరిగాక చాలాసేపు ఆగదిలో ఉన్నాడని తేల్చారు. రోజూ కట్టెలతో వండుకునే తేజ్‌సింగ్ పొయ్యిలో ఒక పిల్లి పడుకుని కన్పించింది. అది పోలీసులను చూసి తొలుత ఇంటి పైకప్పు మీదకు చేరింది. వారు చాలాసేపు ఆగదిలో ఉన్నందున కిందకి దిగి పొయ్యిలో వెచ్చగా పడుకుంది.

"సార్! నేలమీద రక్తం చాలావరకు తుడిచినట్టుగా ఉంది. ఈపిల్లి నాకేసినట్టుంది" కానిస్టేబుల్ చెబుతూనే పిల్లివైపు చూశాడు.

"నేలమీద రక్తం ఈపిల్లి నాకేస్తే వింతేం కాదు. మనం మరోరోజు లేటయితే ఇది శవంపైపడి ఎంతోకొంత కొరికేసి శవం చెవులు తినేసేది. ఇది మనిషి రక్తం రుచి మరిగింది" ఇన్‌స్పెక్టర్ కామెంట్ చేసి ఆగదిలో అనుమానించదగినవి ఏమైనా ఉంటే సేకరిద్దామని వెతుకులాటలో పడ్డాడు. వేలిముద్రల నిపుణులు ఎంత వెతకాలో అంతా వెతికారు. ఏఒక్క ఆధారం అక్కడ లభించలేదు. చివరికి పెదాలు విరిచారు. శవాన్ని పోస్టుమార్టమ్‌కు పంపించి ఆగదిని లాక్ చేసి అక్కణ్నించి పోలీసులు నిష్క్రమించారు. ఆ మరుసటి రోజు పోలీసులు మళ్లీ ఆగదిలోకి వచ్చారు. అక్కడ పిల్లి పొయ్యిలో దూరి పడుకుని ఉంది. ఈసారి అది పారిపోలేదు. అలవాటున్నట్టుగా పడుకుని చూస్తోంది. ఇన్‌స్పెక్టర్ ఆపిల్లిని నిశితంగా చూసి దాని మెడలో ఉన్న ఎర్రని రిబ్బన్‌పై దృష్టి నిలిపాడు. దాన్ని మెల్లగా పట్టుకుని ఆ రిబ్బన్ తీశాడు. అది రిబ్బన్ కాదు. ఎరుపు రంగు రుమాల్. తాడులా చేసి చిన్నపేపర్ మధ్యలో నొక్కిపట్టి రబ్బర్‌బాండ్ వేయబడి పిల్లిమెడలో కట్టబడింది. ఎరుపు రుమాల్‌ను వేలిముద్రల నిపుణులకు అందించి వెంటనే ఫింగర్‌ప్రింటులు కావాలని కోరాడు ఇన్‌స్పెక్టర్. ఆమరుసటిరోజు సాయంత్రానికి వేలిముద్రలు చాలా లభించాయి. వాటి ఆధారంగా హంతకుడు ఎవరైంది కూపీలాగే ప్రయత్నంలో పడ్డారు పోలీసులు. ఆ వేలిముద్రలుగల వ్యక్తి పేరు రాజ్. అతడిది ముంబాయ్. అక్కడే దాదాగిరి చేస్తున్నాడని తెలుసుకోవడానికి పోలీసులకు పెద్దసమయం పట్టలేదు. దేశవ్యాప్తంగా క్రిమినల్స్, వారి వేలిముద్రలు చాలావరకు పోలీసులు సేకరించుకుని ఉన్నందున నేరం జరిగిన కొన్ని గంటల్లోనే నేరగాడి చేరువలోకి వెళ్లగలుగుతున్నారు. వలలు వేసి అర్థరాత్రివేళ ఒకబార్‌లో తప్పతాగి పోలీసులకు చిక్కాడు. రాజ్ కుంటుతున్నాడు.అతడి ఎడమపాదం ఫ్రాక్చర్ అయ్యింది. 'ఏదో యాక్సిడెంటులో తీవ్రగాయం అయినందున ఇప్పుడు నేరాలకు దూరంగా ఉన్నా. నన్ను అనుమానించొద్దు' అని చెప్పుకుని బయటపడాలనుకున్నాడు. పోలీసులు రాజ్ నివాసముంటున్న రెడ్‌లైట్ ఏరియాలో ఒకింట్లో అతడిని తీసుకుని వెళ్లి చూశారు. అక్కడ రక్తంతో తడిసిన కత్తి, రక్తపు మరకలున్న షర్టు ఒక మూల దొరికాయి. దాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాజ్‌కు ఇంటరాగేషన్‌లో నిజాలు చెప్పక తప్పింది కాదు.

"సాబ్ తేజ్‌సింగ్ ఒకప్పుడు నేరగాడే. అతడిది నేపాల్. గూర్ఖా ఉద్యోగానికి వచ్చినవాడు నేరాలు చేస్తూ బతికేవాడు. అయితే ఇద్దరం కలిసి సిఖాదాస్ వద్ద ఉన్న డబ్బును ఆశించి అతడిని చంపేసి దోచుకుందామనుకున్నాం. అందుకు తగిన ప్లాన్ ఉండాలి. అతడి ఇంటికి కాపలాకు చేరాడు. ఎందుకో ఈమధ్య నేరాలు చేయనని అని చెప్పడమే కాకుండా నారహస్యాలు బయటపెట్టకుండా ఉండాలంటే లక్షల్లో డిమాండు చేశాడు. దాంతో వాడిని చంపడం సరైన మార్గమని వాడి ఇంటికి వెళ్లి ఇద్దరం బాగా తాగాక నేనే వాడిని పొడిచేశాను. ఒక్క ఆధారం వదలకుండా తాగిన సీసాలు, గ్లాసులు అక్కణ్నించి తీసుకుని పోయాను. నావేలి ముద్రలు మీకు ఎలా చిక్కాయో నాకు అర్థం కావడంలేదు"

"నీవు పిల్లిమెడలో రుమాల్‌ను తాడులా చేసి దానిమధ్యలో కాగితాలు చుట్టావు. వాటిమీద నీవేలి ముద్రలున్నాయి."

"పెద్ద తప్పు చేశాను. మీరు పిల్లుల మీద పరిశోధనలు చేస్తారని నాకు తెలియదు.ఆపిల్లి అంటే నాకు, తేజ్‌కు ఎంతో ఇష్టం"

"ఆపిల్లి మెడలో రిబ్బన్ ఎందుకు కట్టావు?"

"తేజ్‌సింగ్ హత్యకేసు నీరుగారిపోయాక ఈప్రాంతానికి వచ్చి పిల్లిని తీసుకుపోవాలనుకున్నాను.దాన్ని పోలిన పిల్లులు నాలుగైదు అక్కడ ఉన్నందున ఆనవాలుకోసం ఆలా రిబ్బన్ కట్టాను"

"నీవు చంపి దోచుకోవాలనుకున్న సిఖాదాస్‌ను ఎప్పుడైనా ఎటెమ్ట్ చేశారా? అదే హత్యాయత్నం చేశారా?"

"మాకు ఏఒక్కసారి కుదిరిచావలేదు. ఈమధ్య వాడు లంకంత కొంపను వదిలి ముంబాయ్ పట్టిపోయాడు. అక్కడేదో వ్యాపారాల్లో ఉన్నాడు. అప్పుడప్పుడు వచ్చేవాడు. వచ్చిన ప్రతిసారి పోలీసు అధికారులకు పార్టీలిస్తుండేవాడు. అందుకే ఏమాత్రం వీలు చిక్కేదికాదు. వాడు మోసాలతో జీవించే రకం. కానీ, మావల్లే హత్యలు చేయడం వంటి నేరాల్లో లేడు. ఒకరకంగా సాదా నేరగాడన్నమాట"

"నీపిల్లి ప్రేమ ఈరోజు కటకటాలపాలు చేసింది. లేకుంటే నీవు దొరికేవాడివికావు. మాకు ఒక్క ఆధారం ఒక్క వేలిముద్ర లభించలేదు. పిల్లి పేరుచెప్పి నిన్ను పట్టుకున్నాం" ఇన్‌స్పెక్టర్ చెప్పి ఆగదిలోంచి వెళ్లిపోయాడు. ★

సీరియల్

జరిగినకథ:

చంచల్‌కుమార్ ఓ గని కార్మికుడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఓ చిన్ని మట్టి గుడిసెలో నివాసం. ఆర్థిక స్తోమత లేని కారణంగా చక్కగా చదివే పిల్లల్ని కూడా బడి మాన్పించి గనిలోనే పనికి కుదిర్చారు. రోజుకు పన్నెండు గంటలపాటు సొరంగం లోపల రెక్కలు ముక్కలు చేసుకొని బొగ్గు తవ్వితే చేతికి వచ్చేది మూడు రూపాయలు. అదే వారి జీవనాధారం మరి. ప్రతిరోజూ ముగ్గురూ కలిసే పనికి వెళతారు. ఓరోజు ఎప్పటిలాగే గనిలో బొగ్గు తవ్వుతున్న చంచల్‌కుమార్ నుదిటికి ... బొగ్గు ముక్క మొన తగిలి గాయమైంది. రక్తం వెల్లువలా కారసాగింది. అతను బాధతో అరవసాగాడు. ఆ తర్వాత....

గని

మూలం : కె. చిన్నప్పభారతి

అనువాదం : వి. వెంకటేశ్వర

(రెండవ భాగం)

పక్కనున్న గుహల్లో పనిచేస్తున్న కార్మికులు పరుగు పరుగున వచ్చి, అతడ్ని ఎత్తుకొని, కాస్త ఎడంగా పడుకోబెట్టారు. తలకు బలమైన దెబ్బే తగిలింది. అప్పుడు మైనింగ్ సర్దార్ అక్కడికి వచ్చాడు. కార్మికులు గుంపులుగా ఉండడం గమనించి, విషయం ఏమిటని అడిగాడు. జరిగిన దాన్ని తెలుసుకొని, వంగి చంచల్‌కుమార్‌ను చూశాడు. "ప్రాణాలతో ఉన్నాడు కదా! ఎందుకింత హంగామా చేస్తారు? రోజూ మెడమీద కత్తి వేలాడుతున్నపుడు ఇదేమంత పెద్ద విషయం!" అంటూ అందర్నీ పనిలోకి వెళ్లమని పురమాయించాడు.

ప్రథమచికిత్స పూర్తయ్యాక పనిలోకి వెళ్లిపోయాడు. చంచల్ కుమార్ ఆరోజు లక్ష్యాన్ని పూర్తి చేయకపోతే, కూలి డబ్బులు అందవు. అవి లేవంటే పొయ్యి మండదు. విశ్రాంతి అన్నది వాళ్లకు మరణంతో మాత్రమే లభిస్తుంది.

ఉత్పత్తి, భద్రత వంటి బాధ్యతలన్నీ మైనింగ్ సర్దారులవే. అయితే అతని దృష్టంతా భద్రతపై ఖర్చు తగ్గించడం, ఉత్పత్తిని పెంచడం మీదా కేంద్రీకృతమై ఉంది. ప్రమాదాల్లో కార్మికులు మరణించడాన్ని అతడు వీధి కుక్కలు దెబ్బతగిలి చావడంతో సమానంగా పరిగణిస్తాడు.

పైకుప్పలో, పెద్ద చీలిక ఏర్పడే అవకాశం ఉందనిపించే చోట్లలో రెండు మూడు అడుగుల మేర రంధ్రం చేయాలి. కాంక్రీటుతో దాన్ని బలవత్తరం కావించాలి. మేకు కొట్టి ఇనుపరేకు అమర్చాలి. ఇది తక్షణం చేయవలసిన పనేనని అతడు గ్రహించాడు. అయితే అదనంగా ఖర్చు పెట్టకుండా ఈ పనిని ఎలా చేయాలి? అని ఆలోచిస్తున్నాడు.

గని అంతటా పని జరుగుతోంది. యంత్రాల శబ్దాలు కార్మికుల మాటలు యుద్ధరంగాన్ని మరపిస్తున్నాయి. చంచల్‌కుమార్, కనయ్ ప్రసాద్ హరిజన్, ఇద్దరూ బొగ్గును తొలచసాగారు. చిన్న బాంబుపేల్చి ఏర్పరిచిన కొద్దిపాటి చీలికలో గడ్డపారను నిలిపి గట్టిగా కదిలించారు. జారి పడిన బొగ్గు దుంగల్ని సమ్మెటతో చిన్నముక్కలుగా పగులగొట్టారు. గాలి ఒత్తిడి, ఊపిరాడక పోవడం, గుహగోడల నుంచి నీళ్ళు స్రవిస్తున్నట్టు ఒళ్లంతా చెమట, దీనికి తోడు తలమీద తలదివ్వె బరువు, మైకం కమ్ముతున్నట్టు నీరసం. ఒంటి మీదుగా బొగ్గు ధూళి, నల్లని దెయ్యాలు తిరుగుతున్నట్టు చెట్లను పొడుస్తోన్న వడ్రంగి పిట్టల్లా నిర్విరామంగా పనిచేస్తున్నారు. మైనింగు సర్దారు నిర్దేశించిన మేరకు తొట్టెల్ని నింపడం గురించే వాళ్ళ ధ్యాసంతా. గనిలో ప్రవేశించినప్పటి నుంచీ 12 గంటలసేపు పని, మధ్యలో కాసేపు భోజన విరామం. ఒక వ్యక్తి సాధించలేని గమ్యాన్ని నిర్దేశించినప్పటికీ సాధించి తీరాల్సిందే. తమ దగ్గర రెట్టింపుగా పనిచేయించుకొంటున్నారని వాళ్లకు తెలియదు. వాళ్లకు తెలిసిందల్లా పొద్దున ఆరు నుంచి సాయంత్రం ఆరుదాకా పనిచేస్తున్నామని మాత్రమే. వాళ్ళ కొలమానమల్లా ఏపూటకాపూట భోజనం లభించడం ఒకటే. సుఖసంతోషాలన్నీ అందులోనే ఇమిడిపోతాయి. దుఃఖం శాశ్వతం అన్నదే వాళ్ళ వినికిడి వేదాంతం.

కార్మికులు నిర్విరామంగా పనిచేస్తోన్నా, పనిలో లోపం ఉందని చెబుతూ ఉంటేనే కార్మికులు తమ పనిలో లోపం రాకూడదన్న తలంపుతో మదిలో శ్రద్ధగా పనిచేస్తారని మైనింగ్ అధికారుల అభిప్రాయం.

వాళ్ళ తిట్ల వేడిమికి గని కాలిపోతుందేమో అనిపించక తప్పదు. వాళ్ళ మాటల్లో, హావభావాల్లో కంపు. దాన్నంతా భరిస్తూ పనిచేస్తేనే సత్ప్రవర్తనగా పరిగణించడం జరుగుతుంది. వీటన్నింటినుంచి తప్పించుకోవాలన్న భావనే జీవనదాహంగా బ్రతుకుతుంటారు కార్మికులు.

వాళ్ళకు స్వాతంత్ర్యం లేదు, హక్కుల్ని అడిగే అవగాహన పెరగలేని అణచివేతకు గురవుతున్నారు. అటువంటి భావనలు మొగ్గ తొడిగితే దాన్ని మొగ్గ దశల్లోనే చిదిమేయడం అక్కడ సర్వసాధారణం. తప్పుడు అభియోగాలు బనాయించి, చిత్రవధ చేయడమో లేపేయడమో ఏదో ఒకటి జరుగుతుంది.

ఘాతుకాల్ని వాళ్ళు సహించలిగారు. కఠిన పలుకులు దిగమింగుకోగలిగారు. మూకుమ్మడిగా తమపై జరుగుతున్న దారుణాల్ని తట్టుకోవాలంటే, తాము అమిత శ్రమ అనే వేదనతో సంలీనమవ్వాలని వారు భావించారు. ఇటువంటి మానసిక స్థితి కలిగివున్న కార్మికులపై దోపిడీ, కుతుకుతలాడించే పరుషవాక్యాలూ!

పైఅధికారుల మెప్పుకోసం మైనింగు సర్దారూ, గుమస్తాలూ కార్మికుల పట్ల

చాలా కఠినంగా వ్యవహరించేవారు. కార్మికుల్ని వాళ్లు తమ బానిసలుగా భావిస్తారు. న్యాయసమ్మతం కాని తమ మాటలకూ, తిట్లకూ వాళ్లు ప్రతిస్పందించకూడదు. వాళ్ల చూపులు విస్మయాత్మకంగానో, ప్రశ్నార్థకంతోనో కనిపించకూడదు. తల వంచుకొనే ఉండాలి. అలా కాని పక్షంలో, ఆరోజు పడ్డ శ్రమంతా వెట్టిచాకిరిగా మారిపోతుంది. వాళ్ళవి గుండెలు కావు. కార్మికుల రక్తాన్ని పీల్చేసే రక్కసులు వాళ్లు.

ఒకసారి ఒకానొక కార్మికుడు భోజనం చేశాక, పదిహేను నిమిషాలపాటు విశ్రాంతి తీసుకోవడానికి అనుమతించమని వినయంగా మనవి చేసుకొన్నాడు. అది కోరిక కాదు. విజ్ఞప్తి మాత్రమే!

అయితే అది తన అధికారానికి పెను సవాలుగా భావించాడు సర్దారు. దీనికి జవాబు పొందడానికి కూడా అతడు అనర్హుడు అని అనుకొన్నాడు. ఈ విషయమై అతనితో చర్చించడమే అతని మనవిని న్యాయబద్ధం చేసినట్లుంటుంది. ఏ కార్మికుడైనా ఇలా ఆలోచించడం మొదలెడితే, గడిస్తోన్న లాభాలు కొంతైనా ప్రమాదంలో పడిపోతాయ్! కంపెనీ తన దోపిడీకీ అనుగుణంగా రూపొందించిన చట్టాలకు చిల్లి పడుతుంది. ఆనకట్టలో కంత ఏర్పడితే నీటినంతా ఖాళీ చేసినట్టు, తమ లభాలకు గండి పడొచ్చు. ఇటువంటి పోకడల్ని మొగ్గలోనే తుంచివేయకపోతే, పై అధికారులు విశ్వానికే విలాసవంతమైన జీవన శైలికీ ప్రమాదం వాటిల్లుతుంది. నమ్మకాన్ని కాపాడుకోవాలి కదా. ఆ విజ్ఞప్తిచేసిన కార్మికులు కొద్దిరోజుల్లో అదృశ్యమై పోయారు.

కార్మికులు దైన్యస్థితికి నెట్టబడ్డారు. అధికార ప్రయోగం ద్వారా వాళ్లకు తెలియపరచినదేమంటే మౌనంగా మారు మాట్లాడకుండా పనిచేస్తూ ఉండాలని దుఃఖం కలిగినా కన్నీరు కార్చకూడదు. మానవుడికి ఆకలి ఎలా అనివార్యమో, దుఃఖం కూడా అనివార్యం, సహజత్వం.

పంకజ్ కుమార్‌కు, వరుణ్‌కుమార్‌కూ ఈ పని కొత్త. కుటుంబ పరిస్థితుల వల్ల వాళ్లు ఇక్కడ చేరారు. చుట్టూ ఉన్న వాతావరణంలోని గాలి కూడా కొత్తగా అనిపిస్తోంది. ఊపిరి పీలిస్తే తల పగిలిపోయేంత వేదనాభరితంగా ఉంది. ఒళ్ళంతా నొప్పి. ఎముకల్లో సూదితో గుచ్చినట్టు సలపరం. కళ్ళలో మంట, చెవిలో ఏదైనా అడ్డం వచ్చినప్పుడు 'గుయ్యి'మనే చప్పుడు. ఈ బానిసతనం వాళ్లను శుష్కింపజేసింది. 'జీవితమంతా ఇలా గానుగెద్దుల్లా జీవించవలసిందేనా? దీనికన్నా ఆకలితో చావడమే మేలు' అని రోత.

చంచల్‌కుమార్‌కు దెబ్బ తగిలినందువల్ల పని కాసేపు ఆగిపోయింది. ఒక తొట్టె నింపి ఉండవచ్చు, ఆ సమయంలో ఇప్పుడు గబగబా పనిచేసి తొట్టె నింపాలి. చంచల్‌కుమార్ పరిస్థితిని చూసి నివ్వెరపోయిన తోటి కార్మికులు ఏ బాధ కలిగినా వాళ్ళకు ఉపశమనం లేదు. అది మరణంతో మాత్రమే లభిస్తుంది. సుకుమార్, కనాయి ప్రసాద్ ఇద్దరూ వెర్రెత్తినట్టు, హంతకుడి చేతుల్లోంచి తప్పించుకొని పారిపోతున్న వాళ్లలా, అలసటను లెక్కించకుండా బొగ్గు తొలిచేస్తున్నారు. పంకజ్‌కుమార్, వరుణ్‌కుమార్‌లు పనికి కొత్తయినా, మృత్యువుతో పోరాడి గెలుస్తోన్న వాళ్ళలా, బొగ్గుని తొట్టెలోకి నింపుతున్నారు. వాళ్ళ తండ్రికి విశ్రాంతి తీసుకొనే వెసులుబాటు కల్పించనా, అతడు విశ్రాంతి తీసుకోలేకపోయాడు. వాళ్లెంత వారించినా వినకుండా అతడు కూడా కొద్దికొద్దిగా తొట్టెల్లోకి వేయసాగాడు.

కళ్ళు మసకబారుతున్నాయి. ఇది నిద్రా! మైకమా? బడలికా? జబ్బా? అతడు ఏదో గ్రహించలేకపోతున్నాడు. అయితే ఏదో ఒకటి అతడ్ని వివశుడ్ని చేస్తోంది. యవ్వనంలో ఉండగా, ఇలాంటి నిస్సహాయస్థితి తనకు రాలేదు. ఇంత కంటె పెద్ద ప్రమాదాల్ని ఎదుర్కోలేదా? పరుగెత్తుతూ, కిందపడి, అంతలోనే పైకి లేచి యథాప్రకారం పరుగెత్తే గుర్రంలా సంభాళించుకోలేదా? మరి ఇప్పుడెందుకు, బురదగుంటలో చిక్కుకున్న ఎద్దులా తల్లడిల్లుతున్నాడు? మీద పడిన వయసు ప్రభావమా? శ్రామికులకు ఇలాంటి సమస్యలు తప్పవా? పిల్లలు, మనవలు అంటూ కుటుంబం పెరిగిపోయినా కట్టె మట్టిలో కలిసిపోయేవరకూ అవిశ్రాంతంగా శ్రమిస్తూనే ఉంటారు కదా! ఈ మైకం ఏమిటి? ఈ మాయ పిశాచికి తన జీవితంలో స్థానాన్ని కల్పించకూడదు.

సాయం సమయం సమీపించే కొద్దీ, విశ్రాంతి లేని పని తాలూకు అలసట అందర్నీ ఆవరించింది. బుట్టలు బుట్టలుగా బొగ్గుతొట్టెలోకి చేరుతోంది. ఆ తొట్టె కాస్తా అమాంతం బొగ్గుని మింగేస్తున్నట్లు త్వరగా నిండడం లేదు. పంకజ్‌కుమార్, ప్రసాద్ ఇద్దరూ శక్తినంతా కూడదీసుకొని పనిచేస్తున్నారు. వాళ్ళ కష్టాన్ని గమనించి, వాళ్లకు సహాయ పడుతున్నట్టు ఓ పెద్ద బొగ్గుదిబ్బ చీలింది. అది తమమీద పడకుండా వాళ్లు జాగ్రత్తపడ్డారు. ఓ కాళికాంబా! పేదల్ని అనుగ్రహించావు తల్లీ! అని నోరారా స్తుతిస్తూ బొగ్గు దిబ్బని పెద్దపెద్ద ముక్కలు చేసి తొట్టెలోనికి నింపుతున్నారు.

పక్కనే పారుతన్న కాలువలో మొహం కడుక్కొన్నాడు. దోసిట్లోకి నీళ్లు తీసుకొని తాగాడు. చేతులు వణికాయి. వంగి నీళ్లు తీసుకొంటుంటే కాళ్ళు నిస్తేజంగా అనిపించాయి. కూచోకూడదు. కూచుంటే సోమరితనం వచ్చేస్తోంది. ధైర్యం, ఉత్సాహం, శక్తి అన్నీ ఉడిగిపోతాయి. శ్రమజీవులు ఇలా ప్రమత్తులయిపోతే యుగయుగాలుగా అపార సంపదను సృష్టిస్తోన్న అపరబ్రహ్మలన్న గౌరవం కాస్తా పోగొట్టుకొంటారు. కాలిని ఆసరాగా పట్టుకొని లేస్తున్న వాడిలా, వేళ్ళు వంచి, పిడికిలిని బిగించి కాళ్ళు ఊనుకొని లేచి నిలబడ్డాడు. కడుపులోనూ, మొహంపైన పడిన చన్నీళ్లు అతని దేహానికి చలనాన్ని, మనసుకు ధైర్యాన్నీ ఇచ్చాయి. నేను కార్మికుడ్ని. కార్మికుల వంశంలో పుట్టినవాడ్ని. సోమరితనాన్ని దరిచేరనివ్వను అనుకొన్నాడు.

అందువల్లనే కార్మికులు అనుదిన ప్రపంచాన్ని మరింత సౌందర్యవంతంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రపంచాబ్జపు తెల్లరేకై పల్లవిస్తున్నందుకు గర్విస్తున్నారు.

సృష్ట్యాది నుంచీ ఒక్కో స్వేదబీజం పదిమొక్కలుగా ఎదిగి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేస్తోంది. అనుకొంటూ పనిరాక్షసుడిలా బొగ్గును తొలచడం మొదలుపెట్టాడు.

ఆవేశమూ, పని పూర్తి చేసెయ్యాలన్న సంకల్పమూ అతడ్ని నిబ్బరం కోలుపోకుండా చేసినా, తాను మునుపటిలా పనిచేయకపోవడం అతడికి తెలుస్తూనే ఉంది. తక్కిన నలుగురూ అతడి పనిలో తలా ఓ చేయి వేశారు. వరుణ్‌కుమార్, సుకుమార్ చేరి ఇద్దరూ బుట్టలో నిండిన బొగ్గుని ఇనుపతొట్టెలోకి మారుస్తున్నారు. పంకజ్‌కుమార్, కన్నాయ్ ప్రసాద్ ఇద్దరూ బొగ్గును ముక్కలు చేసి బుట్టలో నింపుతున్నారు.

సాయం సమయం సమీపించే కొద్దీ, విశ్రాంతి లేని పని తాలూకు అలసట అందర్నీ ఆవరించింది. బుట్టలు బుట్టలుగా బొగ్గుతొట్టెలోకి చేరుతోంది. ఆ తొట్టె కాస్తా అమాంతం బొగ్గుని మింగేస్తున్నట్లు త్వరగా నిండడం లేదు. పంకజ్‌కుమార్, ప్రసాద్ ఇద్దరూ శక్తినంతా కూడదీసుకొని పనిచేస్తున్నారు. వాళ్ళ కష్టాన్ని గమనించి, వాళ్లకు సహాయ పడుతున్నట్టు ఓ పెద్ద బొగ్గుదిబ్బ చీలింది. అది తమమీద పడకుండా వాళ్ళ జాగ్రత్తపడ్డారు. ఓ కాళికాంబా! పేదల్ని అనుగ్రహించావు తల్లీ! అని నోరారా స్తుతిస్తూ బొగ్గు దిబ్బని పెద్దపెద్ద ముక్కలు చేసి తొట్టెలోనికి నింపుతున్నారు.

(ఇంకావుంది)

ఆరోగ్యం



పిల్లల్లో వినికిడి శక్తి మళ్లీ వస్తుందా?

మెదడు ఒక కంప్యూటర్ లాంటిది. ఇందులో మనం ఏ సమాచారం నిక్షిప్తం చేస్తామో అదే నిల్వ వుంటుంది. తర్వాత మనకు కావాల్సినప్పుడు ఆ సమాచారాన్ని మనకు అందిస్తుంది. ఏ భాష అయినా నేర్చుకోవడానికి మాట ముఖ్యం. మాట అర్థం అవ్వాలంటే ఎదుటి వారు మాట్లాడేది వినిపించాలి. వినడం వల్ల భాష నేర్చుకుంటాం. వినికిడి శక్తి లేకపోతే భాష నేర్చుకోవడంలో వెనకబడతారు. స్కూల్లో టీచరు చెప్పే పాఠాలు సరిగా అర్థం కావు. చెప్పేది వినపడకపోవడంతో వీరు మూగవారుగా మారే అవకాశముంది. ఈ రెండు సమస్యలకు సరైన చికిత్స చేయకపోవడం వల్ల వారు మానసికంగా దెబ్బతినే అవకాశముంది.

డా॥ కెవిఎస్ఎస్ఆర్‌కె శాస్త్రి,
ఇఎన్‌టి వైద్య నిపుణులు,
యశోద హాస్పిటల్,
సోమాజిగూడ,
హైదరాబాద్.
ఫోన్ : 9848046437

ఐదేళ్ల అవినాష్ అల్లరి పిల్లాడని పేరుంది. కానీ చదువులో ఎప్పుడూ వెనకపడతాడు. ఇంట్లో, బయట అందరినీ ఆటపట్టిస్తాడు. వీడికున్న వినికిడి సమస్యను తల్లిదండ్రులు గమనించలేదు. స్కూల్లో పరధ్యానంగా వుంటాడు. చెప్పింది చెవికెక్కదు. పరీక్షల్లో మార్కులు తక్కువొస్తున్నాయి. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పారు స్కూలు యాజమాన్యం. అనుమానమొచ్చి ఇఎన్‌టి వైద్యుణ్ణి సంప్రదించారు. వినికిడి శక్తి పరీక్ష చేసి లోపం వుందని గుర్తించారు. తర్వాత దానికవసరమైన చికిత్స చేశారు. ఇప్పుడు అవినాష్ క్లాసులో ఫస్ట్ వస్తున్నాడు.

చూపు లేకపోతే ఎంత ఇబ్బంది వుంటుందో వినిపించకపోతే కూడా అంతే ఇబ్బంది కలుగుతుంది. ఇది అనుభవించిన వారికే తెలుస్తుంది. వినపడకుంటే కమ్యూనికేషన్ దెబ్బతింటుంది. చుట్టూ ఏం జరుగుతోందో అడిగి తెలుసుకునే అవకాశమూ లేదు. అర్థం కాదు. ఎవరితోనూ మాట్లాడలేరు. సమాధానం చెప్పలేరు.

చిన్న పిల్లల్లో వినికిడి లోపం వుంటే తీవ్రమైన సమస్యగా పరిగణించాలి. పుట్టుకతోకానీ ఇతర కారణాలతో కానీ భాష రాక ముందు చెవిటివారిగా మారిన వారిని ప్రీ లింగ్యువల్ డెఫ్ అంటారు. మొదటి మూడేళ్ల వయసులో చెవిటివారిగా మారిన వారిలో భాష పోతుంది. భాష వచ్చి ఎనిమిది సంవత్సరాలైనా వినికిడి శక్తి కోల్పోతే వచ్చిన భాష పోతుంది.

కారణాలు

- వంశపారంపర్యంగాను
- మేనరికాల వల్ల వచ్చే జన్యుమార్పిడుల వల్ల
- గర్భస్థ శిశువులకు వచ్చే ఇన్‌ఫెక్షన్ల వల్ల
- కొన్ని రకాల ఇంజక్షన్లు గర్భవతిగా ఉన్నప్పుడు తల్లికి, తర్వాత నవజాత శిశువుకు ఇవ్వడం
- పుట్టిన తర్వాత తీవ్ర ఇన్‌ఫెక్షన్ రావడం
- పుట్టిన తర్వాత వచ్చే కామెర్లు (బైలురుబిన్ 20 కంటే ఎక్కువుండడం)

ఎలాంటి పరీక్షలు అవసరం?

చిన్న వయసులోనే వినికిడి శక్తిని తల్లిదండ్రులు గుర్తించాలి. శిశువు పుట్టి మూడో నెల వచ్చేసరికి వినికిడి శక్తి ఎలా వుందో చిన్న పరీక్షల ద్వారా గుర్తించొచ్చు. ఆరు నెలల తర్వాత శాస్త్రీయ పరీక్ష చేయొచ్చు. చిన్న పిల్లలకు వినికిడి శక్తి చాలా ముఖ్యం. చాలా చిన్న పరీక్షల వల్ల పిల్లల్లో వినికిడి శక్తి వుందా? లేదా? అనేది తెలుసుకోవచ్చు.

నెలలు నిండకుండా పుట్టిన వారికి, పుట్టిన వెంటనే కామెర్లు వచ్చిన వారికి, ఎక్కువ కాలం ఇంక్యుబరేటర్‌లో వుంచిన వారికి, నవజాతి శిశువులకు వచ్చే ఇన్‌ఫెక్షన్లు ఎక్కువ. యాంటిబయాటిక్స్ ఇచ్చిన వారికి, ఏ వయసులోనైనా మెదడు వాపు వ్యాధి వచ్చిన వారికి, ఎనిమిదేళ్లలోపు కొన్ని రకాల ఇంజక్షన్లు (ఇవి వినికిడి శక్తిపై ప్రభావం చూపుతాయి) తీసుకున్న వారికి ఈ పరీక్షలు అవసరం.

పరీక్ష చేసే విధానం

మూడు నెలల వరకు అటోఎకోస్టిక్ మిషన్ పరీక్ష చేస్తారు. ఈ పరీక్ష పిల్లలను ఇబ్బందికి గురిచేయదు. తక్కువ ఫ్రీక్వెన్సీలో తరంగాన్ని చెవి లోపలికి పంపిస్తారు. ఈ తరంగాలు చెవిలో నుంచి మెదడుకు చేరుకున్నప్పుడు కాక్లియ నుంచి కొన్ని రిఫ్లెక్షన్లు (పరావర్తనం) వస్తాయి. చెవి బయటికి వచ్చినప్పుడు ఆ తరంగాలను స్వీకరిస్తారు. ఈ పరీక్షలో ఫెయిలైన వారికి తర్వాత పరీక్షలు చేస్తారు.

చెవి నరంలోకి శబ్దం వెళ్తుందా? లేదా? అనేది తెలుసుకోవడానికి బ్రెయిన్‌స్టెమ్ ఆడిటరి ఎవోక్ రెస్పాన్సెస్ (బెరా) పరీక్ష చేస్తారు. ఇది ఇసిజి పరీక్ష లాగే వుంటుంది. 40 డెసిబెల్స్ వరకు వినికిడి లోపం వుందో లేదో తెలుసుకోవచ్చు. 40 డెసిబెల్స్ లోపు వినికిడి లోపం వున్న వారు మూగవారుగా మారడం తక్కువ. వీరిలో మూడేళ్ల తర్వాత వినికిడి శక్తి లోపాన్ని ప్లే ఆడియోమెట్రి పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చు.

ఇంపిడెన్స్ ఆడియోమెట్రి పరీక్షలో ఒక చెవిలో శబ్దాన్ని పంపించి రెండో చెవిలో దాని రిఫ్లెక్స్ చూస్తారు.

(వినికిడి యంత్రం ఎప్పుడు అవసరమౌతుంది? వినికిడి శక్తి లోపించకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి వివరాలు పైవారం)





ఇంగువ సాంబారు

కావలసిన పదార్థాలు

కందిపప్పు - పావుకిలో, చింతపండు -50 గ్రాములు, దాల్చిన చెక్క - చిన్న ముక్క, ధనియాలు - 50 గ్రాములు, ఇంగువ - కొద్దిగా, వెల్లుల్లి - 10 రేకలు, అల్లం - చిన్న ముక్క, ఆనబకాయ- 50 గ్రాములు, ములక్కాడలు -3, ఎండుమిర్చి - 3, ఉప్పు - సరిపడా , పసుపు - చిటికెడు, జీలకర్ర - 25 గ్రాములు, ఉల్లిపాయలు -4, యాలకులు - 2, లవంగాలు - 2, గుమ్మడి కాయ - 50 గ్రాములు, కొత్తిమీర, కరివేపాకు - కొద్దిగా, కొబ్బరికోరు - అరచిప్ప

తయారు చేయు విధానం

ముందుగా కందిపప్పును మెత్తగా ఉడికించి మిక్సీలో వేయాలి. కూరగాయలన్నీ తరిగి పెట్టుకోవాలి. చింతపండు రసంలో ఉప్పు, పసుపు, తరిగిన కూరగాయ ముక్కలు, కొబ్బరి ముద్ద, కరివేపాకు వేసి ఉడికించాలి. బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి. దినుసులన్నీ అందులో వేసి వేయించి మెత్తగా పొడి చేసి పెట్టుకోవాలి. బాగా ఉడికాక దినుసులతో చేసుకున్న సాంబార్‌పొడిని వేసి ఒక పొంగు వచ్చాక దింపాలి. దింపే ముందు కొత్తిమీర వేసుకోవాలి. స్టౌమీద బాండీపెట్టి కొద్దిగా నూనె వేసి కాగాక తాలింపు గింజలు, కొద్దిగా ఇంగువ వేసి సాంబారులో కలుపుకుంటే ఇంగువ సాంబారు రెడీ..!.

రసం

కావలసిన పదార్థాలు

ధనియాలు - 100 గ్రాములు, చింతపండు - 100 గ్రాములు
జీలకర్ర - 20గ్రాములు, పచ్చిమిర్చి - 2
పసుపు - కొద్దిగా, మెంతులు - 1 స్పూను
ఆవాలు - 1 స్పూను, టొమాటో - 1
మిరియాలు -20గ్రాములు
వెల్లుల్లి - 3 రేకలు, కొత్తిమీర, కరివేపాకు - కొద్దిగా
బెల్లం - సరిపడా (తీపి ఇష్టపడేవాళ్లకి)

తయారు చేయు పద్ధతి

రసం పొడి కోసం జీలకర్ర, మెంతులు, ఆవాలు, ధనియాలను కొద్దిగా నూనెలో వేయించుకుని పొడి చేసి పెట్టకోవాలి. పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్దగా నూరి పెట్టుకోవాలి. అరలీటర్ నీటిలో ఈ రసం పొడిని వేసుకుని మరగబెట్టుకోవాలి. అందులోనే కొద్దిగా పసుపు, ఉప్పు, బెల్లం నూరిన వెల్లుల్లి, పచ్చిమిర్చి ముద్ద వేయాలి. బాగా మరిగాక దింపే ముందు కొత్తిమీర, కరివేపాకు వేయాలి. కళాయిలో నూనె వేసి తాలింపు వేసి కాగబెట్టుకున్న రసంలో కలుపుకుంటే చాలు. నోరూరించే రసం తినడానికి సిద్ధంగా ఉన్నట్టే.



ఉలవచారు

కావలసిన పదార్థాలు

ఉలవలు - పావుకేజీ
నూనె - 100 గ్రాములు
చింతపండు - 50 గ్రాములు
పసుపు - కొద్దిగా
ఉప్పు - సరిపడా
పోపుగింజలు - 1స్పూను
కొత్తిమీర, కరివేపాకు - 2 రేకలు

తయారు చేయు విధానం

ఉలవలను 4గ్లాసుల నీళ్లలో పోసి బాగా ఉడికించాలి. కొద్దిగా నీరు ఇంకాక ఉప్పు, కరివేపాకు, పసుపు, చింతపండు వేసి బాగా మరిగాక దింపేముందు కొత్తిమీర, కరివేపాకు వేయాలి. చివరగా ఇందులో పోపు వేసుకుంటే ఉలవచారు తయారైనట్టే. ఇక తినడమే తరువాయి.

మద్రాసు సాంబారు

కావలసిన పదార్థాలు

కందిపప్పు-అరకేజీ, చింతపండు - 100, పచ్చికొబ్బరి - అరచిప్ప, ఇంగువ - కొద్దిగా, నూనె - 200 గ్రాములు, బెల్లం - 50 గ్రాములు, ఉప్పు - తగినంత, ఎండుమిర్చి - 15, ధనియాలు - 4 స్పూన్లు, ములక్కాడలు - 4, వెల్లుల్లి - 6 రేకలు, ఉల్లిపాయలు - 4, పసుపు - కొద్దిగా, తాలింపు గింజలు - 2 స్పూన్లు, టొమాటోలు - 4, మిరియాలు - 1స్పూను, మినపప్పు -2 స్పూన్లు, శెనగపప్పు - 2స్పూన్లు,

తయారు చేసే విధానం

కందిపప్పు మెత్తగా ఉడికించి మిక్సీలో వేసుకోవాలి. ములక్కాడ ముక్కలు, టొమాటో ముక్కలు చింతపండు, పప్పును రసంలో వేసి ఉడికించాలి. అందులోనే ఉప్పు, బెల్లం, పసుపు వేసి మరగనివ్వాలి. ధనియాలు, మినపప్పు, శెనగపప్పు, ఎండుమిర్చి, మిరియాలను కొద్దిగా నూనెలో వేసి వేయించి పొడి చేసుకోవాలి. కొబ్బరి, వెల్లుల్లి కూడా ఆ పొడిలోవేసి మెత్తగా చేసి మరిగే చారులో వేయాలి. రెండు సార్లు పొంగు వచ్చాక దింపేముందు కొత్తిమీర చల్లుకోవాలి. బాండీలో నూనె వేసి కాగాక తాలింపు గింజలు వేసి వేగాక కొద్దిగా ఇంగువ వేసుకొని సాంబారులో కలిపితే మద్రాసు సాంబారు తయార్.

స్నేహం

బీర్బల్ కథలు

మిగతా వచ్చేవారం...



ఏంటబ్బా...!

పిల్లలూ... పైన బొమ్మలూ, అంకెలూ, అక్షరాలూ ఉన్నాయి కదా. ఇంగ్లీషులో తిమింగలాన్ని, మేకని ఎమంటారో దానిలోనుండి ఆ బొమ్మల పక్కనున్న అక్షరాలను తీసేయండి. వాటన్నింటినీ కలిపితే ఒక వాక్య వస్తుంది. ఆదేంటో చెప్పండే. తెలీకపోతే మాత్రం జవాబ చూడండి

ఏవి ఎన్ని?

ఫ్రెండ్స్...ఇక్కడ కొన్ని న్యూస్ పేపర్లు, కొన్ని బాటిళ్లు, కొన్ని కోక్ టిన్నులు ఉన్నాయి. ఏవి ఎన్నో లెక్కబెట్టి చెప్పండి.

వీటి పేర్లేంటి?



CHARTEE

SBOKO

LIPSECN

LOOCSH

SARERE

జవాబులు

<u>ఏంటబ్బా? :</u> why to go

<u>జత చేద్దాం:</u> 1-5, 2-10, 3-4, 6-9, 7-8.

<u>ఏవి ఎన్ని? :</u> నాలుగు కోక్ టిన్నులు, ఐదు బాటిళ్లు, ఏడు న్యూస్ పేపర్లు.

<u>వీటి పేర్లేంటి? :</u> teacher, books, pencils, school, eraser.

<u>ఆరు తేడాలేంటో... :</u> చెట్టుమీది కొబ్బరి బోండాం, కుడి వైపు జిరాఫీ తలపై కొమ్ములు, కొబ్బరి ఆకు, ఆకులపైన ఉన్న బల్లి తోక, కుడివైపున్న జిరాఫీ మెడమీది మచ్చ, ఎడమ వైపున్న చిన్న ఆకుల కొమ్మ చివరి భాగం.

బాలనేస్తాలు

జత చేద్దాం

హాలో ఫ్రెండ్స్! ఇక్కడ రకరకాల సీతాకోక చిలుకలు ఉన్నాయి. వాటిలో కొన్ని ఒకేలా ఉంటాయి. అవేంటో కనిపెట్టి చెప్పండే.



దారి చెప్దామా...



ఆరు తేడాలేంటో...



చుక్కలు కలిపేద్దాం

అట్టమీది కథ

రాజకీయం అంటే నిర్మాణం
అవ్యవస్థ నుండి సువ్యవస్థలోకి
అసమానతనుండి సమానతలోకి
అడ్డంకులు దాటుకుంటూ
సమాజగమనాన్ని సాగించే
అలుపెరగని ప్రయాణం ...

కొందరికి మాత్రం ...
రాజకీయం ఓ వ్యాపారం
రాజీలేని లాభాలే గమ్యం
నోట్ల కట్టల వేటలో
విలువల పరిత్యాగం
స్వ పరివారానికే పట్టం
పట్టుజారనీయని వ్యూహం!

అందుకే ఇప్పుడు
సొతంత్ర భారతం ...
సకుటుంబ విచిత్ర భారతం!!

'సకుటుంబ' భారతం

-వి. రాజగోపాల్.

'మరేటనుకుంటున్నావ్... సత్తిబాబంటే.. చీపురపల్లిలోనేమో సత్తిబాబా, గజపతినగరంలో అప్పలనర్సయ్య.. ఆలావిడ ఝాన్సీ విజయనగరం పార్లమెంటా... అనుకున్నట్లే మూడు సీట్లు తెచ్చుకున్నాడ్రా అనుకుంటే, నెల్లిమర్ల సీటు సాంబశివరాజు కొడుకు వద్దన్నాడు కదా! అద్దైనా బయటోలకు ఎవలికి ఇవ్వనేదు. ఆల మేనకోడలు మొగుడు జిల్లా చేర్‌మెన్ బడ్డుకొండ అప్పలనాయుడుకే ఇప్పించుకుండు. ఇండియాలోనే రికార్డంట కదా! అంత పట్టు మా సత్తిబాబుకెలా వచ్చిందో ...' కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల పందారం తరువాత విజయనగరం జిల్లాకు చెందిన ఓ మిత్రునికి వచ్చిన సందేహం ఇది! ఆయన సందేహం సంగతి ఎలా ఉన్నప్పటికీ ఆ అరుదైన ఘనతను సొంతం చేసుకున్న ఘనత మాత్రం మన మంత్రి బొత్సా సత్యనారాయణదే! ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులకు ఒకేసారి నాలుగు టిక్కెట్లు కట్టబెట్టడం దేశ చరిత్రలో ఏమో కాని మన రాష్ట్రంలో మాత్రం నభూతో!

'రాజకీయనేతలు పుట్టరు. తయారుచేయబడతారు' ఇది ఓ తత్వవేత్త చెప్పిన మాట. సమాజగమనంలో చోటుచేసుకునే సంఘటనలు, ప్రజల ఆకాంక్షలు, ఉద్యమాలు, వారు చేసే పోరాటాలు, వాటి విజయాలు, పరాజయాలు వీటినుండే నేతలు తయారవుతారు. అలా తయారుకావడం ఓ చారిత్రక అవసరం కూడా. ప్రపంచ అనుభవం ఇదే! మన అనుభవం కూడా దానినే నిగ్గుతేల్చింది. శతాబ్ధకాలపు దాస్యశృంఖలాలను తొలగించుకోవడానికి భారతమాత ఎన్ని పురటినొప్పులు పడిందో, ఎందరు వీరులకు జన్మనిచ్చిందో, వారిలో ఇప్పటికీ జాతిని ప్రభావితం చేసే నాయకులుగా జనం గుండెల్లో మిగిలిపోయిన నేతల గురించి ప్రత్యేకంగా గుర్తుచేయాల్సిన అవసరం లేదుకదా! భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం సాగిన వీరతెలంగాణా విప్లవపోరాటం మనకందించిన పోరాటవీరుల్ని మరచిపోలేం కదా! కారంచేడు, చుండూరు తదితర సంఘటనల తరువాత ఉవ్వెత్తున ఎగిసిన దళితచైతన్యం అందించిన నాయకులను, ఉవ్వెత్తున సాగుతున్న కులవివక్షవ్యతిరేక పోరాటాలను చూస్తూనే ఉన్నాం. రాష్ట్రమంతా రగిలిన సారా వ్యతిరేక పోరాటం ఆ పోరాటానికి ఎక్కడికక్కడ నాయకత్వం వహించిన ధీరవనితలు! విద్యుత్ ఛార్జీల పెంపు వ్యతిరేక ఉద్యమంలో ముందునిలిచిన యువకిశోరాలు! అప్పట్లో ఓ ప్రముఖ పత్రిక సంపాదకులు తన కాలమ్‌లో 'కమ్యూనిస్టులు ... ముఖ్యంగా మార్క్సిస్టులు ఎందరో నాయకులను తయారుచేస్తున్నారు. ఏ జిల్లాలో, ఏ వూరిలో చూసినా కొత్తకొత్త నాయకుల పేర్లే. ఇదివరకెప్పుడు వినని పేర్లు. పోరాటాల్లోనూ ముందుంటున్నారు.

ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. ఇక జానెడు జాగా కోసం అలుపెరిగిన సాగిన భూపోరాటం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.. ఇక్కడ త్యాగాలుంటాయి. పగిలిన తలలు, విరిగిన కాళ్ల, చిరిగిన చీరలు కనిపిస్తాయి. దూసుకొచ్చే పోలీసు బుల్లెట్లు ప్రత్యక్షమవుతాయి. అమరవీరుల స్థూపాలు జనం నివాళులందుకుంటాయి. ఇటువంటి పోరాటాల నుండే జాతిని ప్రభావితం చేసే నాయకులు పుట్టుకొస్తారు. సమాజహితం కోసం ముందుండి నడిపిస్తారు. ఇది నాణానికి ఒక భాగం మాత్రమే! ఇటువంటి నాయకులు ఇప్పుడు కొందరే! అక్కడక్కడే!

మరో భాగంలో దీనికి భిన్నం. ఇక్కడ నాయకులుగానే పుడతారు. పుట్టీపుట్టక ముందే కాబోయే నాయకులుగా కీర్తనలు అందుకుంటారు. వారికోసం పదవులు రిజర్వు చేయబడతాయి. వంధిమాగధులు చుట్టూ చేరతారు. వారి ప్రతి కదలికా మీడియాలో చర్చనీయాంశం అవుతుంది. జనం జీవితం తెలియకుండానే వారిని ప్రభావితం చేసే వ్యక్తులవుతారు. తాత నుండో, నాన్న నుండో, అమ్మ నుండో, అత్త నుండో, అన్న నుండో రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుంటారు. కుటుంబ సంపదను పంచుకున్నట్లు పదవుల్లోనూ భాగం వేసుకుంటారు. పార్టీ నాయకత్వం కాదూ కూడదంటే బతిమాలో, బామాలో, గోడ దూకేస్తామని బెదిరించో పదవులను తమ కుటుంబపరం మాత్రమే చేస్తారు. సొంతలాభం కొంతైనా చెడుతుందనుకుంటే ఉన్న పార్టీని చీల్చివేయడానికైనా వెనుకాడరు. కుటుంబ రాజకీయచక్రం నిరాటంకంగా సాగడమే వారికి ముఖ్యం.

మన రాష్ట్రంలో ...!

మన రాష్ట్రంలో పైపైనే చూసినా 50కిపైగా కుటుంబాలు ఇలా రాజకీయాల్లో కొనసాగుతున్నాయి. దాదాపుగా వీరందరికి వేరే వ్యాపారాలు కూడా ఉన్నాయి. అటు వ్యాపారం ... ఇటు రాజకీయం! ప్రజాసేవ చేయాలంటే ఎంత కష్టమైనా పడాలి కదా! మన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబంతో మొదలుపెడితే ఆయన తల్లి జయమ్మ దాదాపు పాతిక ఏళ్లుగా అక్కడ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఆయన సోదరుడు వివేకానందరెడ్డి, బావమరిది రవీంద్రనాథ్‌రెడ్డి ఆ ప్రాంత ప్రజలకు రాజకీయంగా చేస్తున్న సేవలు తెలిసిందే. తాజా ఎన్నికల్లో వైఎస్ కుమారుడు జగన్‌కూడా రాజకీయరంగ ప్రవేశం చేసి, యధాశక్తి ప్రజాసేవ చేయడానికి కంకణం కట్టుకున్నారు! పిసిసి అధ్యక్షుడు డి. శ్రీనివాస్ కుమారుడు సంజయ్‌కూడా రాజకీయాల్లోకి వచ్చేశారు. శ్రీకాకుళం జిల్లాలో మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు, ఆయన సోదరుడు కృష్ణంరాజు చక్రం తిప్పుతున్నారు. ఈ జిల్లాలోనే తెలుగుదేశం పార్టీకి చెందిన ఎర్రన్నాయుడు, ఆయన సోదరుడు అచ్చెన్నాయుడు రాజకీయాల్లోనే ఉన్నారు. మరోనేత కిమిడి కళా వెంకట్రావు ఇటీవలే ప్రజారాజ్యం తీర్థం పుచ్చుకోగా ఆయన సోదరుడితోపాటు మరదలు మృణాళిని తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. విజయనగరం జిల్లాలో బొత్సా తోపాటు శత్రుచర్ల విజయరామరాజు, అశోకగజపతిరాజుల కుటుంబాలు కూడా రాజకీయాల్లోనే ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో తోట నర్సింహులు, ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ కుటుంబాలు రాజకీయాల్లో కొనసాగుతున్నాయి.



హత్యలు ... వారసత్వాలు ...

మనదేశంలో ఇందిరాగాంధీ హత్య అనంతరం రాజీవ్‌గాంధీకి పట్టం కట్టడం, రాజీవ్‌గాంధీ అమానుష హత్య అనంతరం సోనియాగాంధీకి ప్రాధాన్యత ఇవ్వడం చూశాం. దక్షిణ ఆసియాలో తరచూ జరుగుతున్న ఈ తరహా సంఘటనలు వారసత్వరాజకీయాలకు ఆలంబనగా నిలుస్తున్నాయి. ఆ విషాద సంఘటనలతో వెల్లువెత్తే సానుభూతిని సొమ్ముచేసుకోవడానికి రాజకీయపార్టీలు ప్రయత్నించడమే దీనికి కారణం. ఇటీవల పాకిస్థాన్‌లో బెనజీర్ భుట్టో దారుణ హత్య అనంతరం ఆమె భర్త జర్దారీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. 19 సంవత్సరాల కుమారుడు బిల్వాల్‌భుట్టో చదువు పూర్తిచేసుకుని వచ్చేంతవరకు తాను ట్రస్టీగా ఆ బాధ్యతలు నిర్వహిస్తానని ఆయన ప్రకటించారు. అంటే బిల్వాల్ రాజకీయ ప్రవేశం షురూ అయినట్టే. పొరుగునే ఉన్న బంగ్లాదేశ్, శ్రీలంకల్లో కూడా ఇదే పరిస్థితి. ప్రజాస్వామ్యానికి మారక ముందు నేపాల్‌లో రాచరిక కుటుంబ వివాదాలు నెత్తుటి ఏరులను పారించాయి.

కాంగ్రెస్ పార్టీ నుండి ఇటీవలే తెలుగుదేశంలోకి చేరిన మాగంటి బాబు కుటుంబంలో కూడా ఇద్దరు క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నారు. తాజాగా ఆయన కుమారులు సైతం ఆసక్తిగా ఉన్నారన్న వార్తలు వస్తున్నాయి. వారి సలహా మేరకే తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని బాబు ప్రకటించిన



వైఎస్ రాజశేఖరరెడ్డి



వివేకానందరెడ్డి



జగన్



రవీంద్రనాథ్‌రెడ్డి



కె. తారక రామారావు | కె.సి.ఆర్ | నేదురుమల్లి జనార్ధనరెడ్డి | నేదురుమల్లి రాజ్యలక్ష్మీ

విషయం తెలిసిందే. కృష్ణాజిల్లాలో ఉపేంద్ర కుటుంబం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన ప్రజారాజ్యం పార్టీలో ఉండగా అల్లుడు లగడపాటి రాజగోపాల్ కాంగ్రెస్ అభ్యర్థిగా రెండవసారి లోక్‌సభ స్థానానికి పోటీచేస్తున్నారు. ఈ జిల్లాలోనే మంత్రి కోనేరు రంగారావు, ఆయన కూతురు కాంత్యాకుమారి, అల్లుడు మల్లురవి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. మల్లురవి సోదరుడు మల్లు భట్టివిక్రమార్క ఖమ్మం జిల్లాలో ఎన్నికల బరిలో దిగారు. గుంటూరు జిల్లా రాజకీయాల్లో రాయపాటి కుటుంబంది కీలకపాత్ర. రాయపాటి సాంబశివరావు ఎం.పి కాగా, ఆయన సోదరుడు రాయపాటి శ్రీనివాస్ జడ్‌పిటిసిగా ఉన్నారు. సోదరుని కుమారుడు రాయపాటి సాయిమోహనకృష్ణ గుంటూరు నగరమేయర్‌గా ఉన్నారు. ఈ కుటుంబం ఇటీవలనే కృష్ణాజిల్లాకు చెందిన మరో నేత దేవినేని నెహ్రూ కుటుంబంతో వియ్యమందింది. గుంటూరు జిల్లా పేరు చెబితే గుర్తువచ్చే మరో కుటుంబం కాసు కుటుంబం. కాసు బ్రహ్మానందరెడ్డి, కాసు వెంగళరెడ్డిల తరువాత ప్రస్తుతం కాసు కృష్ణారెడ్డి చక్రం తిప్పుతున్నారు. ఆయన కుమారుడు మహేశ్‌రెడ్డి చూపు కూడా రాజకీయాలపైనే! మరో మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కుమారుడు నాలుగేళ్ల క్రితమే రాజకీయప్రవేశం చేశారు.

మనకు మాత్రమేనా?

ఈ తరహా కుటుంబ రాజకీయాలు మన దేశానికో, రాష్ట్రానికో పరిమితమనుకుంటే పొరపాటే! ప్రపంచవ్యాప్తంగా దాదాపుగా అన్ని దేశాల్లోనూ ఈ తరహా వారసత్వ పంపిణీ కనపడుతుంది. అమెరికాలో సీనియర్, జూనియర్ బుష్‌ల రాజకీయం చూసిందే. ఆ దేశంలో దాదాపు 25కుపైగా రాజకీయ కుటుంబాలు ఉన్నాయి. వీరు ఏదో రూపంలో అక్కడి చట్టసభల్లో సభ్యులుగా కొనసాగుతారు. బ్రిటన్‌లో 50కిపైగా కుటుంబాలు ప్రత్యక్షరాజకీయాల్లో ఉన్నాయి. ఈ కుటుంబాల నుండి ప్రతిసారి ఒక్కరైనా ఎంపీలుగా ఎన్నికవుతుంటారు. భార్యాభర్తలు ఇద్దరూ చట్టసభ్యులుగా ఉన్న జంటలు బ్రిటన్‌లో 20కిపైగా ఉన్నాయి. పలు ఇతర దేశాల్లోనూ ఇదే స్థితి.

గుంటూరు నగర మేయర్‌గా రెండున్నర సంవత్సరాల పాటు కొనసాగారు. ప్రకాశం జిల్లాలో నెల్లూరుకు చెందిన మాగుంట కుటుంబమే చక్రం తిప్పుతోంది. ఆ కుటుంబం నుండి ప్రస్తుతం ఇద్దరు రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్నారు. నెల్లూరు జిల్లా పేరు చెబితే నేదురుమల్లి, ఆనం కుటుంబాలు గుర్తువస్తాయి. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి ఇటీవలే రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన సతీమణి, మంత్రి రాజ్యలక్ష్మీ ప్రస్తుత ఎన్నికల్లో వెంకటగిరి నుండి మళ్లీ బరిలోకి దిగారు. తన కుమారుడికికూడా టిక్కెట్ తెప్పించడానికి ఆయన చేసిన ప్రయత్నాలను ఆనం కుటుంబం తిప్పికొట్టింది. ఆనం కుటుంబంలో రామనారాయణరెడ్డి, వివేకానందరెడ్డిలతో పాటు మరో ముగ్గురు రాజకీయాల్లోనే ఉన్నారు. ఈ జిల్లాకే చెందిన నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి కుటుంబసభ్యులు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. హైదరాబాద్ కాంగ్రెస్ నేత పి. జనార్ధన్‌రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు విష్ణువర్ధనరెడ్డి రాజకీయప్రవేశం చేశారు. ప్రస్తుతం ఆయన జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అధికారప్రతినిధిగా ఉండగా, ఆయన సోదరి మరో నియోజకవర్గంలో తిరుగుబాటు అభ్యర్థిగా రంగంలోకి దిగారు. అనంతపురం జిల్లాలో జెసి, కర్నూలులో కెఇ, చిత్తూరులో రాజగోపాల్‌నాయుడు కుటుంబం... ఇలా చెప్పుకుంటే ఈ లిస్టు చాంతాడులా సాగిపోతూనే ఉంటుంది. ఎన్టీఆర్ కుటుంబసభ్యుల్లో ఒక్క పురంధరేశ్వరి ఆమె భర్త దగ్గుబాటి వెంకటేశ్వరరావు మినహా మిగిలిన వారందరూ తెలుగుదేశం పార్టీలోనే ఉన్న సంగతి తెలిసిందే. ఆ పార్టీ అధినేత చంద్రబాబు కుమారుడు లోకేశ్ సైతం ఇటీవల రాజకీయాలపై మోజు పెంచుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి. కుప్పంలో ప్రస్తుతం ఆయనే ప్రచారబాధ్యతలు చూస్తున్నారు. తెలంగాణా నినాదంతో ఏర్పాటైన టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తన కుమారుడు కె. తారకరామారావుకు టిక్కెట్ కేటాయించడం వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే ఆ పార్టీలో ఆయన మేనల్లుడు హరీష్‌రావు నాయకత్వస్థానంలో ఉన్నారు. ఇక చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పుట్టీపుట్టకముందే కుటుంబపాలన ముద్ర వేసుకుంది. ఆయన బావమరిది అల్లు అరవింద్, తమ్ముళ్లు నాగబాబు, పవన్‌కళ్యాణ్‌లే ఆ పార్టీలో ఇష్టారాజ్యం చెలాయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

నెహ్రూ ... గాంధీ కుటుంబం!

స్వాతంత్ర్యానంతరం భారత రాజకీయాల్లో కుటుంబపాలనకు తెరతీసింది నెహ్రూ, గాంధీ కుటుంబమే! ఆ కుటుంబం బాటలో ఆ తరువాత దేశ వ్యాప్తంగా పలు కుటుంబాలు సాగాయి. మోతీలాల్ స్ఫూర్తితో స్వాతంత్ర్యపోరాటంలోకి అడుగిడిన జవహర్‌లాల్ నెహ్రూ 1947 నుండి 1964 వరకు భారత ప్రధానిగా కొనసాగారు. నెహ్రూ మరణానంతరం రాజ్యసభ సభ్యురాలిగా నామినేట్ అయిన ఆయన కూతురు ఇందిరాగాంధీ లాల్‌బహుదూర్‌శాస్త్రి మంత్రివర్గంలో సమాచార, ప్రసారశాఖ మంత్రిగా కొనసాగారు. శాస్త్రి

మరణానంతరం నెహ్రూ వారసురాలిగా ఇందిరాగాంధీ రంగ ప్రవేశం చేశారు. ఇక అప్పటినుండి ఆమెకు, ఆమె కుటుంబానికి తిరుగులేదు. తన వారసుడిగా తెరమీదకు తీసుకువచ్చిన సంజయ్‌గాంధీ ఆకస్మిక మరణంతో, రాజకీయాలంటే అంతగా ఆసక్తి చూపని రాజీవ్‌గాంధీ అరంగ్రేటం తప్పలేదు. 1984 నుండి 1989 వరకు ఆయన ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన దారుణ హత్య అనంతరం రాజీవ్‌గాంధీ సతీమణి సోనియాగాంధీ వైపు కాంగ్రెస్‌కు దిక్కుగా మారారు. జాతీయత అంశం వివాదాస్పదంగా మారడంతో ప్రధాని పదవిని చేపట్టకపోయినప్పటికీ అధికారచక్రం తిప్పేది ఆమే అన్న సంగతి బహిరంగ రహస్యమే. సోనియా కుమారుడు రాహుల్‌గాంధీ భవిష్యత్ యువరాజుగా ఇప్పటికే ప్రచారం పొందారు. రాహుల్ సోదరి ప్రియాంక కూడా రాజకీయాల్లో క్రియాశీలమే! ఆమెను రాజకీయాల్లో ఇంకా ప్రత్యక్షంగా పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులు ఒత్తిడి చేస్తున్నాయి. ప్రస్తుతానికి తనకు అంత ఆసక్తిలేదని ఆమె చెబుతున్నప్పటికీ తప్పనిసరైతే ఆ బాధ్యతలు మోయడానికి ఆమె సిద్ధమే! సంజయ్‌గాంధీ భార్య మేనకా గాంధీ. ఆమె కుమారుడు వరుణ్‌గాంధీ భారతీయజనతాపార్టీలో కొనసాగుతున్నారు.

మరిన్ని కుటుంబాలు ...!

నెహ్రూ-గాంధీ కుటుంబం చూపిన బాటలోనే జమ్ము కాశ్మీర్‌కు చెందిన షేక్ అబ్దుల్లా కుటుంబం నడిచింది. షేక్ అబ్దులా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించగా, ఆయన భార్య బేగం అక్బర్ జహన్ అబ్దుల్లా ఎం.పిగా పనిచేశారు. ఆయన కుమారుడు ఫరూక్ అబ్దుల్లా, మనవడు ఒమర్ అబ్దుల్లా కూడా ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ రాష్ట్రానికే చెందిన ముక్తి మహమ్మద్ సయ్యిద్ కుటుంబమూ రాజకీయాల్లోనే కొనసాగుతోంది. కేరళలో కె. కరుణాకరన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించగా, ఆయన కుటుంబానికే చెందిన కె. మురళీధరన్ లోక్‌సభ సభ్యునిగా, పద్మజావేణుగోపాల్ కేరళ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీనాయుడు కుటుంబం నుండి వచ్చిన శరద్‌పవార్ కేంద్ర మంత్రి కాగా, ఆయన కూతురు సుప్రియా సూలే రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ఆయన సమీప బంధువులు అజిత్‌పవార్, జే పవార్ కూడా మహారాష్ట్ర రాజకీయనాయకులే. రాజస్థాన్‌లో మిర్ధా కుటుంబం రాజకీయంగా పట్టుసాధించింది. పట్నాయక్ కుటుంబానిదీ ఇదే దారి. బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానిదే పైచేయి. బీహార్ ముఖ్యమంత్రిగా ఆయన భార్య రబ్రీదేవికి బాధ్యతలు అప్పగించగా, బావమరిది సాధూ యాదవ్‌కూడా చక్రం తిప్పుతున్నారు. భారతీయజనతా పార్టీలో సింధియా కుటుంబ ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ కుటుంబానికే చెందిన మాధవ్‌రావ్ సింధియా కాంగ్రెస్ నాయకుడిగా కొనసాగుతుండగా మిగిలిన వారు బిజెపిలో కీలకబాధ్యతల్లో ఉన్నారు. పొరుగునే ఉన్న తమిళనాడులో కరుణానిధి కుటుంబగొడవలు, కర్నాటకలో దేవగౌడ పుత్రప్రేమ మనకు సుపరిచితమే! ఒమర్ అబ్దుల్లా, సచిన్‌పైలట్, నితిష్‌మిశ్రా,ప్రియదత్,జైపాండ్, జ్యోతిరాదిత్యసచింద్ర, నవీన్‌జిందాల్ తదితర యువనేతలు ఇలా కుటుంబరాజకీయాల కారణంగానే పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు.

★


పి. జనార్ధన్‌రెడ్డి


విష్ణువర్ధనరెడ్డి


ఎర్రన్నాయుడు


బొత్సా సత్యన్నారాయణ

పాలిటిక్స్ అంటే ...?

పాలిటిక్స్ అంటే పౌర ప్రభుత్వాల్లో వ్యక్తుల బృందాలు నిర్ణయాలు తీసుకునే క్రమం . ఈ పదం గ్రీక్ భాష నుండి పుట్టింది. గ్రీక్‌లో 'పొలిస్' అంటే రాష్ట్రం లేదా నగరం అని అర్థం. రాష్ట్రం లేదా నగరానికి సంబంధించిన విషయాలను ఆ భాషలో పొలిటికాస్ అని పిలుస్తారు. ఆ పదమే లాటిన్‌భాషలో పొలిటికస్‌గానూ, ఫ్రెంచ్‌లో పొలిటిక్‌గానూ, ఇంగ్లీషులో పొలిటిక్స్‌గానూ స్థిరపడింది. ఇక పొలిటిషియన్ అంటే పాలిటిక్స్ ద్వారా ప్రజాభిప్రాయాలను ప్రభావితం చేసే వ్యక్తి అని అర్థం.

కథ

సంధ్యా సౌందర్యం

'కానీ ఇప్పుడు మనం ఏమీ చేయలేం.. ఊళ్లో కులం పట్టింపు ఎంతో నీకు తెలుసు. అలాగని పెద్దవాళ్లని ఒప్పిద్దామన్నా ఏం చెప్పి ఒప్పించాలి? నీ పరిస్థితిలో ఉన్న వాడికి ఏ తండ్రి మాత్రం పిల్లనిస్తాడు..? పోనీ తప్పని తెల్సినా మీ ఇద్దరికీ ఏ రిజిస్టర్ మ్యారేజ్ చేద్దామన్నా సీత బయటికి వచ్చే ఆడపిల్ల కాదు' అతని మాటల్లో స్నేహితుడికి సాయం చేయలేని నిస్సహాయత వినిపించింది.

'అలాకాదు. నువ్వే ఏదైనా చేయాలి.. నేను ఉద్యోగం సంపాదిస్తాను. ఆస్తులు సంపాదిస్తాను. కానీ అప్పటికి సీత వేరేవాళ్ల సొంతమైపోతుంది. అందుకే నువ్వే ఏదైనా పరిష్కారం చూపాలి..' ఆనంద్ కన్నీళ్లు ఆగడం లేదు.

- సరిదే నాగేశ్వరరావు

'అదేమిటి...? ఎప్పుడూ లేనిది వంకాయ తెచ్చారు...?'

భర్త తీసుకొచ్చిన కూరల సంచిలోంచి కాయగూరలు బయట పెడుతూ అడిగింది సావిత్రి.

రాజారావుకు వంకాయ పడదు. ఆ కూర తింటే ఒంటిపై దద్దుర్లు, దురదలు వస్తాయని డాక్టరు వంకాయ తినొద్దన్నారు. అందుకే ఇంట్లో ఎప్పుడూ వంకాయ వండదు సావిత్రి.

"అనంత్ వస్తున్నాడు.. వాడికి గుత్తి వంకాయ అంటే ఇష్టం కదా. అందుకే తెచ్చాను" చెప్పాడు రాజారావు.

"ఏమిటి అన్నయ్య వస్తున్నారా...? ఈ విషయం నాకు చెప్పలేదేం..? మీకు ముందే తెలుసన్నమాట" ఆనందం, నిష్ఠూరం మిళితం చేసింది సావిత్రి.

"ఆ.. నిన్ననే ఫోన్ చేశాడు. ఈ రోజు బండికి వస్తున్నట్లు నీకు చెబుదామనే అనుకున్నాను. ఏదో పరధ్యానం" స్నేహితుడు వస్తున్నాడనే ఆనందం అతని మాటల్లో తొణికిసలాడింది.

"అన్నయ్య ఉండేది హైదరాబాద్‌లో కదూ... ఇంత హఠాత్తుగా ఎందుకొస్తున్నట్టో...!"

"ఏమో.. వాడు పుట్టి పెరిగిన ఊరు వదిలి ఇరవై ఏళ్లపైనే అయ్యింది. ఎప్పుడైనా నేను వెళ్లి వాడిని చూడడమే.. ఇటువైపు వాడు వచ్చిందే లేదు. ఇన్నేళ్ల తర్వాత సొంతూరు వస్తున్నాడు..."

'ఏముంది ఈ ఊళ్లో చేయడానికి.. ఆయనకు ఏం మిగిలింది.. ఆయనకు పెళ్లీ పేరంటం లేదు.. సొంతకొంప ఉన్నా దీపం పెట్టే దిక్కులేక భూతాల కొంపలా తయారైంది. అయినవాళ్లమైనా.. స్నేహితులమైనా.. మనమే. పాపం ఏముందని ఈ ఊరు వస్తున్నాడో...!" విచారంగా అంది పార్వతి.

"నువ్వే అన్నావుగా అయిన వాళ్లకోసమే వస్తున్నాడేమో...' భార్య ఇచ్చిన టీ కప్పు అందుకని పడక కుర్చీలో కూర్చుంటూ ఆరోజు పేపరు చేతిలోకి తీసుకున్నాడు రాజారావు. అతని కళ్లు పేపర్లో అక్షరాలపై పరుగు తీస్తున్నాయి. అతని ఆలోచనలు మాత్రం అంతకన్న వేగంగా స్నేహితుడి చుట్టూ తిరుగుతున్నాయి.

ఆనంద్ రాజారావు స్నేహితుడే కాదు.. బంధువుకూడా. గోళీలాట దగ్గర నుంచి క్రికెట్ వరకూ కలిసే ఆడుకున్నారు. ఎల్‌కెజీ నుంచి డిగ్రీ వరకూ కలిసే చదివారు.

ఆ ఊరిలో వాళ్లు తిరగని వీధిలేదు. ఈదని కాలువ లేదు. ఎక్కని చెట్టు లేదు. గోదావరి పెద్ద కాలువలో అరటి బోదెలతో చేసిన తెప్పమీద ఈ గట్టు నుంచి ఆవలికి వెళ్లేవారు. అక్కడ లంకల్లో బొప్పాయి, పుచ్చకాయలను తెంచి తెచ్చేవారు. స్నేహితులతో కలిసి ఈతల పోటీలు పెట్టుకునేవారు. ఒంటి మీద బట్టలు తీసి అవి తడవకుండా ఒక చేత్తో పైకి పట్టుకుని రెండో చేతితో కాలువ ఈదుతూ ఆవలి ఒడ్డుకు చేరడంలో ఇద్దరూ సిద్ధహస్తులే. కార్తీకమాసం చలిలో తెల్లవారుజామునే కాలువలో మునిగి శివాలయంలో దీపాలు పెట్టడం అంటే వారికి మహాసరదా. ఒక్కటేమిటి వాళ్ళు చేయని అల్లరి లేదు. అనుభవించని ఆనందం లేదు. కోనసీమ అందాల మధ్య వాళ్ల బాల్యం అపురూపంగా సాగితే.. వారి ఆనందాన్ని చూసి పెద్దలు తమ బాల్య మాధుర్యాన్ని నెమరేసుకునేవారు.

ఇంటర్లో వాళ్లకి సీత పరిచయం అయ్యింది. తెల్లగా.. పొడవుగా పట్టుపావడాతో.. చలాకీగా ఉండే ఆమె సహజంగానే కాలేజీ కుర్రాళ్లను ఆకర్షించింది. అయితే చిత్రంగా సీత మాత్రం ఆనంద్ గ్యాంగ్‌లోనే చేరింది. అన్ని ఆటల్లో వాళ్లతో పోటీపడేది.

అరటి తెప్పపై లంకల్లోకి వెళ్లి అక్కడ కర్రపెండ్లం, వేరుశనగ పెరికి కాల్చుకు తినడం అంటే సీతకి మహా ఇష్టం. సైకిల్ పోటీల్లో మగవాళ్లను సైతం ఓడించేది. ఒకసారి పోటీల్లో కింద పడితే ఆమె మోకాలి చిప్ప పగిలింది. పెద్ద హడావిడే

అయ్యింది. అయినా సీత తన అల్లరి మానలేదు.

సీత జతకలిశాక రాజారావు, ఆనంద్‌ల జోరు మరీ ఎక్కువైంది. ఆ ఊళ్లో కాలేజీ చదువు వరకూ వెళ్లింది వాళ్ల ముగ్గురే కావడంతో పెద్దవాళ్ల పెద్దగా పట్టించుకునే వాళ్ళు కాదు. హఠాత్తుగా ఒకరోజు ఆనంద్ నిద్రమాత్రలు మింగాడు.

ఈ విషయం ఆ పల్లెటూరిలో పెద్ద కలకలమే రేపింది. రాజారావు బుర్ర పనిచేయలేదు.

'ఏమిత్రా.. ఏమిటీ ఈ పిచ్చిపని..? నువ్వేమిటీ ఆత్మహత్యకు ప్రయత్నించడం ఏమిటి..' స్నేహితుడు నిలదీస్తుంటే బోరుమన్నాడు ఆనంద్.

" సీతకు పెళ్లంట..."

ఆనంద్ మాటలకు అర్థం కానట్టు చేశాడు రాజారావు 'అయితే' ....?

సీత లేకుండా నేను బతకలేనురా..' విషయం అర్థమైంది రాజారావుకి.

"సీతకు చెప్పావా...?"

"చెప్పాను. తనకూ ఇష్టమే కానీ వాళ్ళ పెద్దవాళ్లు ఒప్పుకోరట. ఇప్పటికే చుట్టరికం కూడా చూశారట. వచ్చే 23 పెళ్లి"

" నిజమే! వాళ్ల కులం వేరు. మన కులం వేరు. పైసా సంపాదన లేదు. ఆస్తులూ లేవు. ఎలా ఒప్పుకుంటార్రా..! అలాగని ఆత్మహత్య చేసుకుంటారా..?" మందలించాడు రాజారావు.

"చెప్పాను కదరా! సీత లేకుండా నేను బతకలేదు'

'కానీ ఇప్పుడు మనం ఏమీ చేయలేం.. ఊళ్ళో కులం పట్టింపు ఎంతో నీకు తెలుసు. అలాగని పెద్దవాళ్లని ఒప్పిద్దామన్నా ఏం చెప్పి ఒప్పించాలి? నీ పరిస్థితిలో ఉన్న వాడికి ఏ తండ్రి మాత్రం పిల్లనిస్తాడు..? పోనీ తప్పని తెల్సినా మీ ఇద్దరికీ ఏ రిజిస్టర్ మ్యారేజ్ చేద్దామన్నా సీత బయటికి వచ్చే ఆడపిల్ల కాదు' అతని మాటల్లో స్నేహితుడికి సాయం చేయలేని నిస్సహాయత వినిపించింది.

'అలాకాదు. నువ్వే ఏదైనా చేయాలి.. నేను ఉద్యోగం సంపాదిస్తాను. ఆస్తులు సంపాదిస్తాను. కానీ అప్పటికి సీత వేరేవాళ్ల సొంతమైపోతుంది. అందుకే నువ్వే ఏదైనా పరిష్కారం చూపాలి..' ఆనంద్ కన్నీళ్లు ఆగడం లేదు.

రాజారావు మాట్లాడలేదు. కాదు అతని దగ్గర మాటల్లేవు.. టీనేజ్‌లో ఉన్న చాలా మంది ప్రేమికులకు వచ్చే ఇబ్బందే తన స్నేహితుడికీ వచ్చింది. ఏం చేస్తాడు...! దీనంగా ప్రాధేయపడుతున్న స్నేహితుడిని కన్నీళ్ళతో చూస్తూ ఉండిపోయాడు. అనుకున్న ముహూర్తానికే సీత పెళ్లి అయిపోయింది. అదేరోజు ఆనంద్ తన అన్నయ్య దగ్గరకి హైదరాబాద్ వెళ్లిపోయాడు. కాలగర్భంలో ఏళ్ళు గడిచిపోయాయి. ఆనంద్ హైదరాబాద్‌లో కాంట్రాక్టులు చేసి బాగా డబ్బు సంపాదించాడు. సీతను మరిచిపోలేని అతను ఆమె జ్ఞాపకాల్లోనే ఉండిపోయాడు. రాజారావు సొంతూరులోనే టీచర్‌గా పనిచేస్తున్నాడు. సీత పెళ్లి రోజున ఊరొదిలిన ఆనంద్ ఇదిగో ఇప్పుడు హఠాత్తుగా వస్తున్నాడు.

"బండి వచ్చే టైం అయ్యింది. స్టేషన్‌కి వెళ్తారా...!" భార్య పిలుపుతో ఈలోకంలోకి వచ్చిన రాజారావు నిట్టూర్చి స్టేషన్‌కు బయలుదేరాడు. పెద్ద కాలువ ఒడ్డున స్నేహితులు ఇద్దరూ నడుస్తున్నారు. దారిపొడవునా ఇద్దరూ మాట్లాడుకోలేదు. ఊరిని నిర్లిప్తంగా గమనిస్తున్నాడు ఆనంద్. వాళ్లు ఎప్పుడూ కూర్చునే చోట కూర్చున్నారు.

పది నిమిషాల మౌనం తర్వాత అడిగాడు ఆనంద్ 'చెప్పారా.. అర్జంట్‌గా నన్నెందుకు రమ్మన్నావ్..'



ఇప్పటికీ ఆమె అవసరం ఉన్నవాడివి నువ్వొక్కడివే.. ఆమె ఆనందం, దుఃఖం కావాల్సినవాడివి నువ్వొక్కడివే.. జీవితాంతం ఆమె కోసం ఎదురు చూసేది నువ్వే... అందుకే నిన్ను రమ్మన్నాను. ఇప్పుడు నువ్వు ఆమెని తీసుకువెళ్లొచ్చు. ఇప్పుడు ఆమెకు కులం లేదు.. నీ ఆస్తిపాస్తులతో ఆమెకి పనిలేదు. నీప్రేమ, ఆదరణ ఉంటే చాలు. జీవితాంతం ఆమె గురించి నువ్వు, నీ కోసం ఆమె ఎదురుచూసింది చాలు.

"ఔను.. నేనే రమ్మన్నాను. ఈ విషయం నీ చెల్లికి కూడా తెలీదు. ఇరవై ఏళ్ల తర్వాత నువ్వు ఈ ఊళ్లో అడుగు పెట్టాల్సిన సమయం వచ్చింది. అందుకే రమ్మన్నాను.'

కొంతసేపు ఆగి ఊపిరి పీల్చుకున్నాడు రాజారావు. మళ్లీ మొదలు పెట్టాడు 'సీత ఇక్కడే ఉంది..'

ఆత్రంగా ముందుకు వంగాడు ఆనంద్.

ఇక్కడే కొరిపెళ్లలోనే ఉంది. చాలా చిక్కిపోయింది. నేనైతే ఆమెను గుర్తు పట్టలేకపోయాను. మునుపటి చలాకీతనం.. ఉత్సాహం ఆమెలో లేవు. వయసు కాదు.. కష్టాలు ఆమెలో జీవాన్ని చంపేశాయి. భర్త వదిలిపెట్టి పందొమ్మిదేళ్లు అవుతోంది. అంటే ఆమెకు పెళ్లైన ఏడాదికి. పెళ్లి రోజునే పెళ్లికొడుకు వదిన మీ ఇద్దరి ప్రేమ విషయం చెప్పిందంట. అప్పుడే పందిట్లో పెద్ద గొడవ.

అప్పటికే ఊరొదిలిన నీకు ఈ విషయం నేనే తెలియనివ్వలేదు. ఇక అప్పటి నుంచి సీతవాళ్లకి అత్తగారికి మధ్య కోర్టులో గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఏడాదికి విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచీ అమ్మగారి ఇంట్లోనే ఉంటోంది. ఈ విషయం నీకు చాలా సందర్భాల్లో చెప్పాలనే ప్రయత్నించాను. కానీ సీత అడ్డుపడింది. నువ్వైనా సుఖంగా ఉంటే చాలంది. అప్పటికీ ఆమె మీద ప్రేమతో నువ్వు పెళ్లీ పేరంటం లేకుండా ఉండిపోవడం చూడలేక మీ ఇద్దర్నీ కలపడానికి నేను ప్రయత్నించాను. కానీ సనాతన చాదస్తానికే విలువిచ్చే సీత కుటుంబం అందుకు అంగీకరించలేదు. సంఘ కట్టుబాట్లు... ఆచారాల మాటున ఆమె జీవచ్ఛవంగా ఉండడానికే వాళ్లు అంగీకరించారు.

కిందటేడాది సీత నాన్న రామచంద్రయ్య చనిపోయారు. అప్పటి నుంచీ ఆమె కష్టాలు మరీ ఎక్కువయ్యాయి. తల్లీతండ్రీ ఉన్నప్పుడు ఎంతో ప్రేమగా, గౌరవంగా చూసే ఆమె తమ్ముళ్లు, మరదళ్ళు ఆమెని పట్టించుకోవడం మానేశారు. ఇప్పుడు ఆ ఇంట్లోవాళ్లకి సీత అవసరం లేదు. సీత కట్టుబాట్లు, ఆచారాలతో వాళ్లకి పనిలేదు. ఆమె ఎక్కడ ఉన్నా ప్రశ్నించే సమయం వాళ్లకి లేదు.

ఇప్పటికీ ఆమె అవసరం ఉన్నవాడివి నువ్వొక్కడివే.. ఆమె ఆనందం, దుఃఖం కావాల్సినవాడివి నువ్వొక్కడివే.. జీవితాంతం ఆమె కోసం ఎదురు చూసేది నువ్వే... అందుకే నిన్ను రమ్మన్నాను.

ఇప్పుడు నువ్వు ఆమెని తీసుకువెళ్లొచ్చు. ఇప్పుడు ఆమెకు కులం లేదు.. నీ ఆస్తిపాస్తులతో ఆమెకి పనిలేదు. నీప్రేమ, ఆదరణ ఉంటే చాలు. జీవితాంతం ఆమె గురించి నువ్వు, నీ కోసం ఆమె ఎదురుచూసింది చాలు. ఈ జీవితసంధ్యా సమయంలో అయినా ఇద్దరూ ఒక్కటవ్వండి. సంధ్యా సౌందర్యాన్ని ఆనందాన్ని అనుభవించండి" ఆవేశంగా చెప్పాడు రాజారావు.

మిత్రుడి మాటలు కన్నీళ్లతో వింటున్న ఆనంద్‌కు దూరంగా నడిచొస్తున్న సీత మసకమసకగా కనిపించింది. ఆమెపై సంధ్యాభానుడు ఎర్రని కాంతి ప్రసరిస్తున్నాడు. ఆ కాంతిలో సీత అగ్నిపునీతలా మెరుస్తూ కనిపించింది.

★

విజ్ఞాన వీచిక

మరోతరం మొబైల్



సెల్‌ఫోన్‌లో వుండే సౌకర్యాలు, 3జి టెక్నాలజీ వేరు. ఈనాటి సెల్‌ఫోన్లు ఫోన్ కంటే ఇతర ఫీచర్లతో ప్రాచుర్యం పొందాయి. కెమెరా, వీడియో మల్టిమీడియా గేమ్‌లూ, ఎమ్‌ఎమ్‌ఎస్ లూ, బ్లూటూత్/ ఇన్‌ఫ్రారెడ్ సదుపాయాలూ, వాయిస్ మెయిల్ వంటివి ఎన్నో ప్రస్తుతం ఫోన్లలో లభిస్తున్నాయి. కొన్ని ఫోన్లలో ఇంటర్నెట్ సదుపాయం వున్నప్పటికీ దాని పనితనం కాస్త ముతకదే. 3జి సదుపాయం వున్న ఫోన్‌లో ఎంతో మెరుగైన పనితనం వుంటుంది. బ్లాక్ బెర్రీ వంటి కొన్ని ఫోన్లలోనే వున్న ఇ-మెయిల్ సౌకర్యంతో పాటు ఫ్యాక్స్, డేటా డౌన్‌లోడ్ కూడా మూడవతరం వ్యవస్థలో లభిస్తుంది. ఇక కుర్రకారుకు ఈ టెక్నాలజీ మంచి తోడు కానుంది.

-కాకర్లమూడి విజయ్

మొబైల్ ఫోన్‌ల టెక్నాలజీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ టెక్నాలజీలు ప్రపంచవ్యాప్తంగా మనదేశం కంటే చాలా ముందుగానే వ్యాపించినా, మనదేశం వెనకబడినా సరే వాటిని అందిపుచ్చుకొంటోంది. తాజాగా మొబైల్ ఫోన్లలో ఒక విప్లవంగా భావించే 3జి (థర్డ్ జనరేషన్ -మూడవ తరం) సెల్ టెక్నాలజీ మన దేశానికి వచ్చింది. అభివృద్ధి చెందిన దేశాలలో ఈ టెక్నాలజీ చాలా ఏళ్లనుండి అందుబాటులో వుంది.

త్రీజి టెక్నాలజీ చాలా పనులను 'ఈజీ' చేస్తుంది. హైస్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్, డేటా ట్రాన్స్‌ఫర్, లైవ్ టీవీ, వీడియోకాల్‌తో పాటు హైక్వాలిటీ మల్టీమీడియో పనితనం ఈ టెక్నాలజీ అందుబాటులోకి తెస్తుంది. ఇంతకాలం ఈ టెక్నాలజీకి అనువైన నెట్‌వర్క్‌గానీ, సాంకేతికంగా 'స్పెక్ట్రమ్' గానీ లేకపోవడం వల్ల మన దేశంలో ఈ తరహా సేవలు రాలేదు. కానీ ఇటీవలే మనదేశంలోని ప్రభుత్వరంగ సంస్థలకు 3జి సేవలు ప్రారంభించవచ్చని ప్రభుత్వ అనుమతి లభించింది. ఈ నేపథ్యంలో ఎంటీఎన్ఎల్ సంస్థ ముంబై, ఢిల్లీ నగరాల్లో ఈ సర్వీసులను ప్రారంభించింది. వెనువెంటనే మరో టెలికాం సంస్థ దేశంలో అతి పెద్ద మొబైల్ సర్వీసెస్‌లో నాలుగవ స్థానంలోవున్న బిఎస్ఎన్ఎల్ 3జి సేవలను దేశమంతటా అందుబాటులోకి తేనుంది.

ప్రపంచంలోనే మొదటిసారిగా 3జి టెక్నాలజీ 2001లో జపాన్‌లో ప్రవేశపెట్టబడింది. అమెరికాలో 2003లో ప్రవేశించింది. మరో నాలుగేళ్లలో ప్రపంచవ్యాప్తంగా 40 దేశాలలో 3జి టెక్నాలజీ సేవలు అందుబాటులోకి వచ్చాయి.

సెల్‌ఫోన్‌లో వుండే సౌకర్యాలు, 3జి టెక్నాలజీ వేరు. ఈనాటి సెల్‌ఫోన్లు ఫోన్ కంటే ఇతర ఫీచర్లతో ప్రాచుర్యం పొందాయి. కెమెరా, వీడియో మల్టిమీడియా గేమ్‌లూ, ఎమ్ఎమ్ఎస్ లూ, బ్లూటూత్/ ఇన్‌ఫ్రారెడ్ సదుపాయాలూ, వాయిస్ మెయిల్ వంటివి ఎన్నో ప్రస్తుతం ఫోన్లలో లభిస్తున్నాయి. కొన్ని ఫోన్లలో ఇంటర్నెట్ సదుపాయం వున్నప్పటికీ దాని పనితనం కాస్త ముతకదే. 3జి సదుపాయం వున్న ఫోన్‌లో ఎంతో మెరుగైన పనితనం వుంటుంది. బ్లాక్ బెర్రీ వంటి కొన్ని ఫోన్లలోనే వున్న ఇ-మెయిల్ సౌకర్యంతో పాటు ఫ్యాక్స్, డేటా డౌన్‌లోడ్ కూడా మూడవతరం వ్యవస్థలో లభిస్తుంది. ఇక కుర్రకారుకు ఈ టెక్నాలజీ మంచి తోడు కానుంది. వీడియో కాల్స్, ఇంటరాక్టివ్ గేమింగ్‌తో పాటు మ్యూజిక్, వీడియో డౌన్‌లోడ్లు వేగవంతంగా జరుగుతాయి. ఇప్పటికీ సెల్‌ఫోన్లు ఓ మాదిరి కంప్యూటర్లలా మారాయి. ఇక 3జితో అవి దాదాపు లాప్‌టాప్‌లలా మారనున్నాయి. ప్రస్తుతానికి మన దేశంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ మాత్రమే 3జి టెక్నాలజీ అందించడం వల్ల దాని వినియోగదారులకు మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. రానున్న కాలంలో మిగతా కంపెనీలకీ ఈ టెక్నాలజీ వాడుకోడానికి అనుమతి రావచ్చు. ఈ సేవల ధరలు ప్లానూ ఇంకా వెలువడలేదు. మొదట్లో కొంత భారీగానే అవకాశముంది. అయితే మిగతా నెట్‌వర్క్‌లు కూడా ఈ టెక్నాలజీ వాడటం ప్రారంభిస్తే పోటీవల్ల ధరలు గణనీయంగా తగ్గుతాయి.

ఇక ఈ 3జి టెక్నాలజీ వాడటానికి అందుకు అనువైన ఫోన్లు (హ్యాండ్ సెట్లు) కావాల్సివుంటుంది. ప్రస్తుతానికి ఇటువంటి ఫోన్ల ధరలు కాస్త ఎక్కువగానే ఉన్నాయి. యాపిల్ సంస్థ ఐ ఫోన్‌లో 3జి టెక్నాలజీ వున్నా ఆ సంస్థ ఎయిర్ టెల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. కానీ నోకియాతో పాటు ఇతర హ్యాండ్‌సెట్ తయారీదార్లు కూడా అందుబాటు ధరల్లో 3జి ఫోన్లను అమ్ముతున్నారు. వీటికి తోడు 'చైనా ఫోన్లు' వుండనే వున్నాయి.

మనదేశంలో కాస్త ఆలస్యంగానైనా 3జి టెక్నాలజీ రంగప్రవేశం చేసింది. రానున్న రోజుల్లో మొబైల్ ఫోన్ టెక్నాలజీ రంగప్రవేశం కొత్త పుంతలు తొక్కుతుందో, కొత్త వింతలు చూపుతుందో వేచి చూడాలి. ★

నవ్వుల్ - పువ్వుల్

అర్థ కోటీశ్వరుడు

పుల్లయ్య : కోటీశ్వరుడు కావడం ఎలా? అన్న పుస్తకం ఇస్తావూ...

ఎల్లయ్య : ఆహా తప్పకుండా. ఇదిగో...

పుల్లయ్య : ఏంటిది...సగం పేజీలు కట్ చేశారు.

ఎల్లయ్య : మరేం పర్వాలేదు. చదివితే అర్థ కోటీశ్వరుడు కావచ్చు.

డబుల్స్



అంకిత్ : ఒరే నీ సైకిల్‌మీద ఇద్దరం వెళదామా?

సుశాంత్ : ఓయస్. కాకపోతే అప్ వెళ్లేప్పుడు నువ్వు...డౌన్ దిగేప్పుడు నేను నడుపుదామే.

ఐదు రూపాయలు



ఒక పిసినారి వాడిని చంపాలంటే ఎలా?

బస్సు కింద ఐదు రూపాయల బిళ్ల పడేసి...

కళ్లు మూసుకో...

(ఓ ఎన్ఆర్ఐ బామ్మ, మనవరాలు కారులో వెళుతున్నారు)

పాప : బామ్మా! కాస్త నిదానంగా నడుపు. నాకు భయంగా వుంది.

బామ్మ : పిచ్చిదానా! ఎందుకంత భయం? నాలాగే కళ్లు మూసుకో.

నొప్పి

సరళ : మొసలిని ముద్దుగా దంత సుందరి అని పిలుస్తారు కదా. దానికి పంటి నొప్పి వస్తే...చెప్పలేనంత బాధ. మరైతే దీనికంటే బాధాకరమైనదేదైనా చెప్పవే సునీతా!

సునీత : ఆ... ఏముందీ! కాళ్లజెర్రికి కాలు నొప్పి రావడం.

సిగ్గు... సిగ్గు...

తల్లి : చిన్నూ! నువ్వు ఆ డ్రమ్ము బయటికి తీసుకెళ్లి ఆడుకో. నాన్న పేపర్ చదవలేకపోతున్నాడు.

చిన్నూ : సిగ్గు సిగ్గు... ఆరేళ్ల పిల్లాడిని నేనే పేపర్ చదవగలను. నాన్న చదవలేడా? యాక్...

వ్యాయామ గ్రంథం

సుబ్బారావు : నేను వ్యాయామానికి సంబంధించి ఒక పుస్తకం కొన్నాను. మూడు నెలలుగా దానిమీదే ఎక్సర్‌సైజ్ చేస్తున్నాను.

వెంకట్రావు : దానివల్ల ఏమైనా ఫలితం కనిపించిందా?

సుబ్బారావు: ఆ...ఇప్పటికి సులభంగా ఆ పుస్తకం ఎత్తగలుగుతున్నాను.

నిద్రలో నడక

పేషెంట్ : డాక్టర్! నాకు నిద్రలో నడిచే అలవాటుంది. దాన్ని మానడం ఎలా?

డాక్టర్ : ఏం లేదు. రాత్రుళ్లు పడకగదిలో గుండుసూదులు చల్లి పడుకో.

కూల్‌కూల్‌గా...

స్వర్గఫలం కర్బూజా

వేసవి అనగానే ఎండలూ, వేడీ, ఉక్కా జ్వరాలూ వంటివే కాదు - రకరకాల పండ్లూ గుర్తొస్తాయి. ప్రత్యేకంగా వేసవి కాలంలోనే పండే ఫలాలు వేసవి నుండి మనకు సేదతీరుస్తాయనడంలో సందేహం లేదు. ప్రకృతి పరంగా ఈ కాలంలో వచ్చే పళ్లు సహజంగా నీరు కలిగిఉండటం వలన అటు వాటికీ లాభం, వాటిని తినడం నేర్చిన మనకూ శ్రేష్ఠం.



-యాజీవ్

వేసవిలో వచ్చే రుచికరమైన అనేక పండ్లలో 'కర్బూజా' ఒకటి. చూడటానికి గుమ్మడి కాయలా కనిపించే కర్బూజా పండుపై 'తోలు' మాత్రమే గరుకు. అది దాటితే లోపలంతా మృదుత్వమే, మధురమే. పుచ్చకాయలలో నీరు ఎక్కువేగానీ కర్బూజాలో నీటితోపాటు నోటిలో వేసుకొంటే కరిగిపోయేంత మెత్తని గుజ్జూ ఎక్కువే. పైగా అది చాలా తియ్యగా, రుచిగా ఉండటం విశేషం. కర్బూజా గింజలు కూడా ఎండబెట్టి వొల్చుకుని తినేంత బావుంటాయి!

కర్బూజాలు మధ్య ఆసియా ప్రాంతంలో పుట్టాయనడానికి ఆధారాలున్నాయి. ఉష్ణప్రాంతాలలో చాలా కాలం క్రితం నుండీ కర్బూజా సాగు జరుగుతోంది. మన దేశంలో అధికంగా పండించబడుతోంది. సాధారణంగా ఏప్రిల్ - జులై మధ్య కర్బూజా సాగు ఎక్కువ. మన ప్రాంతంలో కర్బూజాగా ప్రసిద్ధి పొందిన ఈ అమృత తుల్యమైన పండును మస్క్ మెలన్ అంటారు. శాస్త్రీయంగా దీన్ని కాంటాటూప్ అని పిలుస్తారు. చాలామంది కర్బూజా ఇరాన్‌లో పుట్టిందని చెప్తారు.

కొంతమంది కర్బూజా పట్టిల్లు భారతదేశమే అంటారు. మనదేశపు ఇసుక నేలలో విరివిగా పండే ఈ మస్క్ మెలన్ ముందు చైనాకీ, ఆ తరువాత యూరప్‌కీ, అక్కడి నుండి ప్రపంచమంతటికీ పాకింది.

కర్బూజా దోస జాతికి చెందిన పండులాగా అనిపిస్తుంది కానీ వాటి మధ్య పరాగ సంపర్కం సాధ్యపడదు. కానీ కొన్ని పండ్లు మాత్రం మృదువైన పైతోలుతో అచ్చం దోసకాయల్లాగే కాకపోతే కాస్త పెద్దవిగా ఉంటాయి. కానీ కర్బూజా అనగానే గరుకుగా ఉండే తోలుపండ్లే ఆనవాలు. ప్రస్తుతం వందలాది హైబ్రిడ్ కర్బూజాలు ప్రపంచవ్యాప్తంగా సాగులో ఉన్నాయి. కానీ స్వచ్ఛమైన అడివి రకం మాత్రం కనుమరుగైందనే చెప్పాలి.

కాబట్టి వేసవిలో కర్బూజాని వదలకండి. కాలానుగుణంగా పండే పండ్లను తినడం అన్ని విధాలా శ్రేయస్కరం. రుచికి రుచీ ఆరోగ్యానికి మేలు.

తినేముందు కొన్ని జాగ్రత్తలు.....

కర్బూజాకి మస్క్ వాసన ప్రత్యేకత. దోరగా మగ్గిన పండుకే అటువంటి వాసన వస్తుంది. కాబట్టి వాసన చూసి కాయ మగ్గితేనే తీసుకోవాలి.

పూర్తిగా పండిన కాయనే తీసుకోవాలి. అక్కడక్కడా పచ్చగా కనిపిస్తుంటే అది పచ్చిదని అర్థం.

పండిన కాయ త్వరగా పాడైపోతుంది. కాబట్టి ఎక్కువ నిల్వ ఉంచకుండా చూసుకోవాలి.

బాగా మెత్తగా అయిన పండ్లు త్వరగా కుళ్లిపోతాయి. అటువంటివి తీసుకోకపోవడమే మంచిది.

కొలంబస్ కర్బూజా

కర్బూజా గ్రీకు దేశంలో క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దంలో నుండే వుండేదనటానికి ఆధారాలున్నాయి. క్రీస్తుశకం ఒకటవ శతాబ్దంలో రోమన్ తత్వవేత్త ప్లీనీ కూడా దీన్ని వివరించాడు. రెండవ శతాబ్దంలో గ్రీకు వైద్యుడు గాలెన్ కర్బూజాలోని ఔషధ విశేషాలను తెలిపితే, మూడవ శతాబ్దంలో రోమన్లు ఈ పండు పెంపకం గురించి వివరించారు. క్రీస్తు శకం ప్రారంభంలో హిమాలయాల దిగువ భారతం నుండి కర్బూజా చైనాలో ప్రవేశించింది.

పదిహేనవ శతాబ్దంలో స్పెయిన్‌లో కర్బూజా ప్రాచుర్యంలోకి వచ్చింది. కొలంబస్ తన రెండవ యాత్రలో కర్బూజా గింజలను తీసుకెళ్లి ఇసాబెలా ద్వీపంలో నాటాడు. పంతొమ్మిది వందల తొంభై నాలుగులో జరిగిన ఈ ఘటన బహుశా కొత్త ప్రపంచానికి కర్బూజాను పరిచయం చేసిన తొలి సందర్భం. అదే కాలంలో ఫ్రాన్స్ రాజైన 'చార్లెస్8' మధ్యయూరప్‌లో ఈ పండును విస్తరింపచేశాడు.



పదిహేడవ శతాబ్దానికి ఉత్తర అమెరికాలోని 'ఇండియన్లు' కర్బూజాను పండించేవారు. అప్పుడప్పుడూ ఈకాయల్లో రుచి సరిగ్గా లేనివి వస్తుండడంతో కర్బూజా వ్యాప్తి వేగంగా జరగలేదని నిపుణులు అంటుంటారు.

పోష్టికాల భాండం

కర్బూజాలో ఆరోగ్యానికి అవసరమైన పదార్థాలు ఎన్నో వున్నాయి. కాబట్టి ఇందులో మంచి వాసన, రుచి లక్షణాలకంటే ముఖ్యమైనవి చాలా వున్నట్లే.

ఎండాకాలంలో శరీరపు వేడిని తగ్గించే లక్షణం ఇందులో వుందంటారు. అయితే ఆకలి లేకపోవడం, బరువు తక్కువ, మూత్రనాళ సంబంధ ఇన్‌ఫెక్షన్లు, మల బద్ధకం, ఎసిడిటీ, అల్సర్లు, అలసట వంటి వాటికి అద్భుతమైన మందుగా పనిచేస్తుంది కర్బూజా. దీనిలోని పీచుపదార్థాలు మంచి విరేచనకారిగా పనిచేస్తాయి.

కర్బూజాలో తీపిదనం వున్నా, కార్బోహైడ్రేట్లు, కాల్షియం తక్కువే. కానీ పోటాషియం ఎక్కువ. అలాగే ఎ,బి,సి విటమిన్లూ ఎక్కువే. రక్తపోటునీ, హృద్రోగాన్నీ నివారించేందుకు కూడా కర్బూజా తోడ్పడుతుందంటారు.

అధికంగా పైత్యరసం విడుదలను నివారిస్తుందని కూడా ఆయుర్వేదం చెబుతోంది. అలాగే శరీరంలో లవణాలు పేరుకోవడం తగ్గించి రక్తపోటుని, మూత్ర పిండాల్లో రాళ్లనీ నివారిస్తుంది.

కర్బూజాలోని పోషక పదార్థాలు

ఒక కప్పు కర్బూజా గుజ్జులో లభించే పోషక పదార్థాలు...

నీరు - 90 శాతం, కలరీలు - 53, కొవ్వు - లేదు, కార్బోహైడ్రేట్లు (పిండి పదార్థాలు) - 12 గ్రాములు, ప్రొటీన్లు - 1గ్రాము, పీచు - 1గ్రాము, సోడియం - 23మిల్లీగ్రాములు, పొటాషియం - 417మిల్లీగ్రాములు, మెగ్నీషియం - 19మిల్లీగ్రాములు, కాల్షియం - 14 మిల్లీగ్రాములు, విటమిన్ ఎ - 5,276 iu, విటమిన్ సి - 57 మిల్లీగ్రాములు.

కర్బూజా రోజు

కర్బూజాకీ తుర్క్‌మెనిస్థాన్‌కీ ప్రత్యేకమైన బంబంధం ఉంది. కర్బూజా పేరున అక్కడ ఏటా ఒక సెలవు దినం కూడా ఉంది. అక్కడి కర్బూజాలు చాలా ప్రత్యేకమైనవి. అక్కడి పంట పద్ధతుల విశిష్టత వలన కర్బూజాలు అద్భుతమైన రుచి, వాసనతో వుంటాయి. వాటిని స్వర్గ ఫలాలని అంటారు. తుర్క్‌మెనిస్థాన్ అధ్యక్షుడైన సాపర్‌మురత్ నియాజోవ్ 1994లో కర్బూజాకి గౌరవసూచకంగా సెలవు ప్రకటించాడు. నియాజోవ్ తనని తాను తుర్కుల నాయకుడిగా పిలిపించుకునేవాడు. ఆపేరు 'తుర్క్‌మెన్‌బషి' ఒక ప్రత్యేకమైన సంకర కర్బూజాకి తుర్క్‌మెన్‌బషి అని పేరు పెట్టారు. ఏటా ఆగష్టుమాసంలో రెండవ ఆదివారం 'మెలన్‌డే' గా అక్కడివారు జరుపుకుంటారు.

ఆరోజు కర్బూజా రకాల ప్రదర్శనతో పాటు నాట్యాలూ, విందులూ, వినోదాలూ ప్రత్యేకంగా రాజధాని అష్గోబత్‌లో చేయబడతాయి.

ఒక పండుని తమ దేశానికే గర్వకారణంగా చెప్పుకోవడంతో పాటు ఆ సందర్భంగా ఏటా పండగ చేసుకోవడం తుర్క్‌మెనిస్థాన్‌కే చెల్లింది. ఆ ఘనత కర్బూజాకే దక్కింది. ★

కొత్త పుస్తకాలు

ముస్లింల గుండె చప్పుడు

షేక్ కరీముల్లా రాసిన కవితా సంపుటి 'ఈద్‌ముబారక్' 38 కవితల విశిష్ట సమాహారం. ప్రతీ కవిత ప్రత్యేకతను సంతరించుకొని ఛిద్రమవుతున్న సగటు ముస్లిం హృదయావేదన కలం ధరించి చెదిరిపోతున్న మానవ సంబంధాలను ఒడిసి పట్టే ప్రయత్నం చేస్తున్నట్లు విదితం అవుతుంది.

"బిస్మిల్లా హిర్రహమా నిర్రహీం" అనే కవిత శీర్షిక కేవలం ముస్లిం పదజాలం కాదు. ఇది మతం ముసుగులో చేసే అరాచకాల్ని చీల్చి మతానికి అతీతంగా దుర్మార్గపు కుత్తుకను హలాల్ చేస్తుంది. ఈ కవిత ద్వారా తన కలాన్ని కరంగా ధరించిన కరీముల్లా అన్ని మతాల ప్రజల జీవన సారాన్ని విడమరుస్తూనే దేశద్రోహులను చీల్చి చండాడాడు. ఈ కవితలో సగటు ముస్లిం జీవన విధానం, దేశభక్తి, సమైక్యజీవనం స్పష్టమవుతున్నాయి.

మరణాల్ని దాటుకుంటూ.... ఒక అస్తిత్వం కవితలో

"కన్పించీ కన్పించని ఒయాసిస్సుకోసం/ విన్పించీ విన్పించని రాగం కోసం / అమృత చరణాల్ని వెతుక్కుంటూ/ విషాదమరణాల్ని దాటుకుంటూ / భేతాళ ప్రశ్నగా మారిన ఒక అస్తిత్వం"

ఈవాక్యాలు ఒక ముస్లిం యొక్క అస్తిత్వవేదనను హృదయ విదారకంగా మానవత్వపు వదనంపై చిందిన రుధిర మరకలను తడుముతున్నట్లు, అన్యాయంగా ఎన్‌కౌంటర్ అయిన సొహ్రాబుద్దీన్, అతని భార్య కౌసర్‌బీల మృత దేహాలను తట్టిలేపుతున్న ఒక సగటు ముస్లిం నిర్వేదనగా తేటతెల్లం అవుతుంది.

"శీనుగాడి కోసం" కవిత కుల మతాలకు అతీతంగా బీదవారి పీడనలను ప్రతిఫలిస్తుంది.

"నీడలా వెంటాడుతున్న దుఃఖాన్ని / దిగమింగి, మింగీ వాళ్ళమ్మ / ఎండిపోయిన తులసి చెట్టులా / అనంత నిశ్శబ్దంలోకి జారుకున్నప్పుడు"

బీదరికం ఎక్కడుంటే అక్కడి నుంచే "పీడనం" ప్రాణం పోసుకొని మనుషులను బేలగా మారుస్తుంది. ఇప్పుడు కావలసింది విభజన కాదు. సమైక్యంగా ఒక చేయి మరొకరు పట్టుకొని నడవడం. ప్రగతివైపు పయనంలో అందరినీ కలుపుకొని ముందుకు సాగడం.

శ్రామికుల చైతన్యం మీద వ్రాసిన "మోదుగపూలు" పెట్టుబడిదారుల మీద, పెత్తందారులమీద విల్లు ఎక్కుపెడుతుంది.

'కఫన్' కవిత ఈనాటి సమాజంలో ఆడపిల్లలపై జరిగే అకృత్యాలకు అడ్డుపడుతుంది. ఈ కవితలో 'ఆయేషా మీరా" అనే విద్యార్థినిని అమానవీయంగా, అత్యంత హేయంగా చంపడాన్ని నిరసిస్తూనే, ఆడపిల్లలలో రావలసిన చైతన్యాన్నీ ప్రబోధించడం విశేషం.

"జనగణమన" కవిత ముస్లింలలో దాగిన దేశభక్తి అవసరమైన సందర్భంలో వెలికి తేవడం ఒక విశేషం.

"నువ్వు అయోధ్యలో కూల్చింది / గుజరాత్‌లో కాల్చింది / మసీదుల్నో ముసల్మానుల్నో కాదు / స్వేదనదులై ఈ నేల నేలంతా / పారుతున్న జనగణమన గీతాల్ని / దేశభక్తి త్రివర్ణ పతకాల్ని."

అవును ఇది ముమ్మాటికీ నిజం. ఈ మట్టిపై జన్మించి, ఈ గాలి పీలుస్తూ, తల్లి ఎదపై నుంచి వికసించి విరబూసిన దేశభక్తికి ప్రతిరూపమే సగటు ముస్లిం హృదయవేదన.

"నెగళ్ళు" కవిత సామ్రాజ్యవాదాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న కాస్ట్రో, ఛావెజ్, అహమ్మదీ నెజాద్, కిమ్ జోంగ్ ఇల్ అందరినీ ప్రశంసిస్తుంది. వారి మహత్యాన్ని తేటతెల్లం చేస్తుంది.

"తెలుస్తలేదు" కవిత ముస్లింల మనుసులోని అభద్రతా భావాన్ని తెలియచేస్తే, "పాచిక్" కవిత ముస్లింలందరినీ సమైక్యంగా ఉంచేందుకు నివేదనై నిలుస్తుంది.

ఈ పుస్తకం ప్రస్తుత కాల, మాన పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తున్న సగటు ముస్లిం గుండె చప్పుడు. చదవవలసిన పుస్తకం.

ఈద్‌ముబారక్
రచన :షేక్- కరీముల్లా , పేజీలు : 100, వెల : 50/ -
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు

- మహమ్మద్ ఇలియాస్

అలరించే పర్యాటక గ్రంథం

చిత్తూరు జిల్లా రచయితల సంఘాధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి గారు ఆమధ్య అమరావతిలో జరిగిన బౌద్ధుల కాలచక్ర దీక్షా కార్యక్రమం సందర్భంగా తమ సతీమణితో అమరావతితో పాటు నూజివీడు, చీరాల, సింగరాయకొండ భద్రాచలం, గోదావరిలో లాంచి విహారం మొదలగు దర్శనీయ స్థలాలను వివరంగా పేర్కొంటూ రాసిన చక్కటి పర్యటనా పుస్తకం ఈ 'ఆ పదిరోజులు'! ఆయన ఇదివరకే ప్రచురించిన 'యూరపు పర్యటనానుభవాలు', వ్యవసాయ శాస్త్రవేత్తగా, వాణిజ్యవేత్తగా తన

స్వీయానుభవాలను రంగరించి రచించిన 'మధురమైన మామిడి' గ్రంథం కూడా పాఠకులను విశేషంగా ఆకర్షించాయి. స్వతహాగా బౌద్ధ మతాభిమానియైన రచయిత కాలచక్ర దీక్షా సందర్భంగానే బుద్ధుని జీవితం, సిద్ధాంతాలను, చరిత్రనూ 'ఆ పదిరోజులలో' ఆసక్తికరంగా వివరించారు. అలాగే తాము నూజివీడులో పరిశీలించిన ఉద్యానవన వ్యవసాయ విశేషాలు సులభగ్రాహ్యంగా చదువరులకు అందించారు. చీరాలలోనూ సింగరాయకొండలోనూ దీర్ఘకాలానంతరం తాము కలుసుకొన్న బంధుమిత్రుల సంగతులను ఛాయాచిత్రాలతో పేర్కొన్నారు. అవి చదువుతున్నపుడు మనం సైతం మన బంధుమిత్రుల సంగతులను స్మరణకు తెచ్చుకొని మౌనంలో మునిగిపోతాము. ఈపుస్తకంలో ముఖ్యంగా పేర్కొనవలసినది రచయిత గావించిన భద్రాచలం గోదావరి విహారయాత్రా వర్ణన. తెలుగువారి సాంస్కృతిక జీవనంలో కలసిపోయిన భద్రాద్రి రామదాసు గీతాలను కూడా సాహితీకారునిగా విస్తృతంగా ఇచ్చారు. తమ పర్యటనానుభవాలలో కమ్యూనిస్టులు, పోలవరం ముంపు విషయాల ప్రస్తావనలో రచయిత నిష్పాక్షికత వ్యక్తమవుతోంది. మొత్తంలో కట్టమంచి బాలకృష్ణారెడ్డి 'ఆ పదిరోజులు' పుస్తకాన్ని కేవలం యాత్రావిశేషాలతోనే గాక, చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, కళలు, దేవాలయాలు, మత భావనల సమాహారంగా తీర్చిదిద్దడం ముదావహం. పాఠకులను అలరించే పర్యాటక గ్రంథాలలో ఇది కూడా తన విశిష్టస్థానం పొందగలదనడంలో సంశయంలేదు. ముద్రణ కూర్పు చక్కగా వున్నాయి.

- ఎ.జి.యతిరాజులు

ఆ పది రోజులు
రచయిత: కట్టమంచి బాలకృష్ణా రెడ్డి
పేజీలు: 78, వెల: రూ.25
ప్రచురణ: సువేరా ఏజెన్సీస్
బాలాజీనగర్, చిత్తూరు 517002.





వింత గ్రామం




చూస్తే కొండల్లా వున్నాయి. కానీ కాపురం వుంటున్న ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఈ రెంటికీ పొంతన కనిపించడంలేదుకదూ. సరిగ్గా మాకూ ఇలాగే అనిపిస్తోంది! సరే అసలు విషయానికి వచ్చేస్తే ఇదో గ్రామం. పేరు కొండవాన్. ఇరాన్‌లోని అజర్‌బైజాన్ తూర్పు రాష్ట్రంలో వుంది. కొండలను చదును చేయడం ఇళ్లు కట్టడం డబుల్ పనులు ఎందుకు? అనుకున్నారేమో! ఏకంగా కొండలనే తొలిచి ఆవాసాలుగా మల్చుకున్నారు. చక్కగా అలంకరించుకున్నారు. అయితే వీటిలో కొన్ని కొండల వయసెంతో తెల్సా! ఎంతా!! 700 సంవత్సరాలే!!! అక్కడ ఇల్లు కట్టుకోవాలి అనిపించిన వారికి ఉలి వుంటే చాలు. ఇల్లు రెడీ అయినట్టే. మరి దాంతోనేకదా కిటికీలు, తలుపులు చెక్కేది.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్ కలంస్నేహం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, **ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.**

పేరు: ఎస్.కె. అమీర్
చదువు: 10వ తరగతి
వయస్సు: 16 సం॥
స్కూలు: జడ్.పి.ఎమ్.సి
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవటం, ఆటలు ఆడటం
చిరునామా: ఎస్.కె. అమీర్
సన్నాఫ్ :ఎస్.కె. మీరావలి, కురిచేడు, ప్రకాశం.

పేరు: పి.శ్రీను
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: ప్రియదర్శిని విద్యాలయం
లక్ష్యం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడం
హాబీలు: కంప్యూటర్ ఆపరేటింగ్, డాన్స్, చదవటం
చిరునామా: పి.శ్రీను
సన్నాఫ్ :రాజారాం, మధిర, ఖమ్మం.

పేరు: లక్కబ్రహ్మం
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూల్: జడ్.పి.ఎస్.ఎస్
లక్ష్యం : సి.ఎ కావడం
హాబీలు: చదవడం, టీవీ చూడడం
చిరునామా: లక్కబ్రహ్మం,
సన్నాఫ్ :నరసింహారావు, రాయగూడెం, నెలకొండపల్లి, ఖమ్మం.

పేరు: జి. ప్రవీణ్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: గీతాంజలి ఉన్నత పాఠశాల
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: చదవటం, క్రికెట్ ఆడడం
చిరునామా: జి. ప్రవీణ్
సన్నాఫ్ : జి. విష్ణువర్థన్ రెడ్డి, లక్ష్మీకాంప్లెక్స్, అచ్చంపేట, మహబూబ్‌నగర్.

పేరు: డి.పరశురాం
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: జడ్.పి.ఎస్ స్కూల్
లక్ష్యం : టీచర్ కావడం
హాబీలు: చదవటం, చెస్, కారమ్స్ ఆడడం
చిరునామా: డి.పరశురాం
సన్నాఫ్ :డి. బిక్షం, నర్సింహుల పేట, వరంగల్.

పేరు: పి. కృష్ణ
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: గీతాంజలి ఉన్నత పాఠశాల
లక్ష్యం: ఆర్మీ ఆఫీసర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం
చిరునామా: పి. కృష్ణ
సన్నాఫ్ : పి.లింగమయ్య, హాజిపూర్, అచ్చంపేట, మహబూబ్‌నగర్.

పేరు: చింతల హరికృష్ణ
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: లిటిల్ హార్ట్స్ హైస్కూల్
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: పుస్తక పఠనం
చిరునామా: చింతల హరికృష్ణ
సన్నాఫ్ :చింతల లోకేశ్వరరావు, మాడుపల్లి, మధిర, ఖమ్మం.